RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 సంచిక : 64 సోమవారం 22. 6. 2026 ఎడిటర్: జెరిపోతుల సంపత్ వెల: 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## భారత్ ఇంధన భద్రతకు
# భారీ ఊరట

### హర్మూజ్ దాటిన 3 ఆయిల్ ట్యాంకర్లు



- 8.6 లక్షల మెట్రిక్ టన్నుల ముడిచమురుతో భారత్‌కు ప్రయాణం
- కేంద్ర మంత్రి సోనోవాల్ ప్రకటన.. ప్రభుత్వ సమన్వయంతోనే సాధ్యమైందని వెల్లడి
- అమెరికా-ఇరాన్ ఒప్పందం తర్వాత సడలిన ఆంక్షలతో తిరిగి ప్రారంభమైన నౌకల రాకపోకలు
- దేశ ఇంధన భద్రతకు ఈ పరిణామం అత్యంత కీలకమని విశ్లేషణ

ఢిల్లీ (తెలంగాణ వాణి)

భారత సముద్ర వాణిజ్యానికి, ఇంధన భద్రతకు పెద్ద ఊరట లభించింది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూడు భారతీయ జెండా కలిగిన భారీ క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లు విజయవంతంగా దాటాయి. 8.6 లక్షల మెట్రిక్ టన్నుల ముడిచమురుతో ఈ నౌకలు ప్రస్తుతం భారత ఓడరేవుల వైపు ప్రయాణిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా కొన్నాళ్లుగా నిలిచిపోయిన ఈ జలమార్గంలో రవాణా తిరిగి ప్రారంభం కావడం భారత్‌కు శుభపరిణామం.

మిగతా 2లో

ఒకేసారి మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ..

# భారత్ మరో ముందడుగు

- కోల్‌కతాలో మూడు స్వదేశీ నౌకలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- దూనగిరి, సంశోధక్, అగ్రే నౌకలతో పెరగనున్న నావికాదళ సామర్థ్యం
- రక్షణ రంగంలో భారత్ కొనుగోలుదారుగా ఉండబోదని స్పష్టం చేసిన ప్రధాని
- సముద్ర శక్తి బలంగా ఉన్న దేశమే ఆర్థికంగా, వ్యూహాత్మకంగా ఎదుగుతుందని వ్యాఖ్య
- యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక సామర్థ్యాలను పెంచనున్న కొత్త నౌకలు





ఢిల్లీ (తెలంగాణ వాణి)

భారత నౌకాదళ శక్తిని, రక్షణ రంగంలో దేశ స్వావలంబనను చాటిచెబుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. కోల్‌కతాలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ఈరోజు జరిగిన కార్యక్రమంలో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన మూడు నౌకలను ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. స్టెల్త్ యుద్ధ నౌక 'దూనగిరి', భారీ సర్వే నౌక 'సంశోధక్', జలాంతర్గామి విధ్వంసక నౌక 'అగ్రే' లను ప్రధాని లాంఛనంగా ప్రారంభించారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. "రక్షణ రంగంలో భారత్ ఇకపై కేవలం కొనుగోలుదారుగా మిగిలిపోదు. మన సైనిక శక్తి ప్రపంచానికి మార్కెట్‌గా మారకూడదు. మన బలానికి నిర్వచనం ప్రపంచానికి మార్కెట్‌గా మారడంలో లేదు, మన స్వావలంబనలోనే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు. ఈ మూడు నౌకలు భారత పరిశ్రమల ప్రతిభకు, ఇంజనీర్ల నైపుణ్యానికి, కార్మికుల కఠోర శ్రమకు నిదర్శనమని, ఇదే నవ భారతానికి ఉన్న అతిపెద్ద బలమని ప్రధాని అన్నారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు.

## కాంగ్రెస్‌లో మళ్లీ రాజుకున్న
# 'థరూర్ వర్సెస్ ఖేరా' లొల్లి

### మోదీ భజనపై సొంత పార్టీలోనే ఘాటు విమర్శలు!

- నావికుల రక్షణపై మోదీ మాట్లాడారని ప్రశంసించిన శశి థరూర్
- విదేశాంగ శాఖ అధికారిక నివేదికలో ఎక్కడా నావికుల ప్రస్తావన లేదన్న పవన్ ఖేరా
- భారతీయ నావికులు మరణించిన అంశాన్ని మోదీ లేవనెత్తారన్న థరూర్



02

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి 25 ఏళ్లు..
## రజతోత్సవ వేడుకలకు హాజరుకానున్న చంద్రబాబు

- సోమవారం బసవతారకం ఆసుపత్రి రజతోత్సవాలు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు
- 25 ఏళ్లుగా క్యాన్సర్ రోగులకు నిరంతర సేవలు
- ఎన్టీఆర్ ఆశయాలను ఛైర్మన్‌గా కొనసాగిస్తున్న బాలకృష్ణ
- పేదలకు తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం



02

## నీట్ విద్యార్థులు ఆ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయింది: పొన్నం ప్రభాకర్

- రీ-నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం
- వేలాది మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని మంత్రి వెల్లడి
- ఇది విద్యార్థుల సంక్షేమానికి నిదర్శనమన్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకున్న నిర్ణయమని ప్రశంస

ఢిల్లీ (తెలంగాణ వాణి)

నేడు జరిగిన రీ-నీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వేలాది మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా విద్యార్థులు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. నీట్ విద్యార్థులు ఉచిత ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.



## ట్రంప్ అబద్ధాల కోరు, మిత్ర ద్రోహి..
# ఇటలీ ప్రధాని మెలోనీ ఫైర్!

- ట్రంప్‌తో తీవ్రంగా విభేదించిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ
- ట్రంప్ అబద్ధాలు చెబుతారని, మిత్రులను వదిలేసి శత్రువులతో కలుస్తారని ఆరోపణ
- ఇతర జీ7 దేశాల నేతలు ట్రంప్‌తో వ్యవహరించిన తీరుకు ఇది పూర్తి భిన్నం
- విభేదాల నేపథ్యంలో అమెరికాతో కీలక వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకున్న ఇటలీ
- రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే మెలోనీ ఈ నిర్ణయం తీసుకున్నారని విశ్లేషణ

న్యూఢిల్లీ ప్రజాసాక్షి జూన్ 21

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన మిత్రురాలి నుంచే ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. యూరప్‌లో ట్రంప్‌కు అత్యంత సన్నిహితురాలిగా, ఆయన విధానాలకు మద్దతుదారుగా పేరు పొందిన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, ఇప్పుడు ఆయనపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు.

మిగతా 2లో



## ముంబైలో మళ్లీ కరోనా
# కేసుల కలకలం!

- ముంబైలో విజృంభిస్తున్న కోవిడ్, స్వైన్ ఫ్లూ కేసులు
- రుతుపవనాల ఆలస్యంతో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదల
- తీవ్ర జ్వరం, దగ్గు లక్షణాలతో ఆసుపత్రులకు పోటెత్తుతున్న రోగులు
- యాంటీబయాటిక్స్ వాడొద్దని, జాగ్రత్తలు పాటించాలని వైద్యుల సూచన



రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ముంబై నగరం వైరల్ వ్యాధుల గుప్పిట్లో చిక్కుకుంది. ముఖ్యంగా గత కొన్ని వారాలుగా కోవిడ్-19, స్వైన్ ఫ్లూ (హెచ్1ఎన్1), ఇన్‌ఫ్లుయెంజా వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు గణనీయంగా పెరిగాయి. దీంతో నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. తీవ్ర జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలతో బాధపడుతూ అనేకమంది వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దాదాపు నెల రోజుల పాటు స్వైన్ ఫ్లూ కేసులు అధికంగా నమోదు కాగా, గత వారం నుంచి కోవిడ్ కేసులు మళ్లీ పుంజుకున్నాయని వైద్యులు చెబుతున్నారు.

# పే అప్‌గ్రేడ్" వెంటనే అమలు చేయాలి

- రెండేళ్లుగా పీఆర్‌పీ చెల్లింపుల్లో జాప్యంపై సింగరేణి అధికారుల ఆగ్రహం
- బకాయిలు చెల్లించకుంటే ఉద్యమమే అంటూ యాజమాన్యానికి హెచ్చరిక
- రూ.277 కోట్ల పీఆర్‌పీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్



కొత్తగూడెం సింగరేణి, జూన్ 21 (తెలంగాణ వాణి)

సింగరేణి అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న రూ.277 కోట్ల ప్రాఫిట్ రిలేటెడ్ పే (పీఆర్‌పీ) బకాయిలను విడుదల చేయాలని సింగరేణి కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎస్‌సీఎంఓఏ) డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారంలో యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని ఆరోపిస్తూ నేటి నుంచి సింగరేణి వ్యాప్తంగా అన్ని రీజియన్లలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంఘం అధ్యక్షుడు టి. లక్ష్మీపతి గౌడ్ ప్రకటించారు. ఆదివారం కొత్తగూడెంలోని కేసీఓఏ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుమారు 2,000 మంది అధికారులు సంస్థ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ వారి సమస్యలపై స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. వివిధ స్థాయిల్లో పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం, యాజమాన్యం నుంచి సానుకూల స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన పీఆర్‌పీ బకాయిలు రూ.277 కోట్లు చెల్లించాల్సి ఉందని, కోల్ ఇండియాలో ఇప్పటికే ఈ చెల్లింపులు పూర్తయ్యాయని తెలిపారు. అలాగే అధికారుల వేతన సవరణ విషయంలోనూ వివక్ష కొనసాగుతోందని, కోల్ ఇండియాలో అమలవుతున్న నూతన వేతన విధానం సింగరేణిలో ఇంకా అమలుకాకపోవడం విచారకరమన్నారు. కంపెనీ క్వార్టర్లలో విద్యుత్ వినియోగానికి సంబంధించి అధికారులపై అన్యాయ భారం మోపుతున్నారని ఆరోపించిన ఆయన, సమస్యలను వెంటనే పరిష్కరించి బకాయిలను విడుదల చేయకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎస్. వెంకటాచారి, సిహెచ్. రాజగోపాల్, ఆర్. కేశవరావు, కమలాకర్, ఎ. హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



02

## కరీంనగర్‌లో ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులో మంటలు..

- డ్రైవర్ అప్రమత్తతో 41 మంది సేఫ్
- కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్తుండగా దగ్ధమైన ఎలక్ట్రిక్ బస్సు
- షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని అంచనా
- డ్రైవర్ అప్రమత్తతతో సురక్షితంగా బయటపడ్డ 41 మంది ప్రయాణికులు
- నిమిషాల వ్యవధిలోనే పూర్తిగా కాలిపోయిన బస్సు

## బీమాక్ సొసైటీలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**తెల్లాపూర్, జూన్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెల్లాపూర్ మండలం ఉస్మాన్‌నగర్‌లోని బీమాక్ సొసైటీ లో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు గౌడ్, బీజేపీ మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు,బీజేపీ కిసాన్ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, డీసీసీఎం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ యాదవ్ , ఆర్ ఎస్ఎస్ సభ్యులు కార్తిక్ పాల్గొన్నారు.అలాగే బీమాక్ సొసైటీ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు మాధవరావు, సందీప్ రెడ్డి, కోశాధికారి వాసుదేవరావు ,గోవర్ధన్, సెక్రటరీ ఏడుకొండలుతో పాటు బీమాక్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. సైబర్ సిటీ అపార్ట్‌మెంట్స్ సభ్యులు కూడా భారీ సంఖ్యలో హాజరై యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన సాధనలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



**భద్రాచలం, జూన్ 21 (తెలంగాణ వాణి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహోన్నత మేధావి, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ప్రొఫెసర్ కె. జయశంకర్ వర్ధంతి వేడుకలను ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు చంద్ర సుబ్బయ్య చౌదరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యక్షులు ఎస్. రాజబాబు, బన్సీలాల్, టి. దాసు, చుక్కా రాంబాబు, డి. తిరుమలరావు తదితరులు చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన కృషి, ఉద్యమానికి అందించిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొని జయశంకర్ సేవలను స్మరించుకున్నారు.

## శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**తేగడ, జూన్ 21 (తెలంగాణ వాణి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ సరస్వతీ విద్యానికేతన్‌లో ప్రత్యేక యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలను ఉపాధ్యాయులు అరుణ, రాజేశ్వరి, శ్రావణి, శైలజలు ప్రదర్శించి వాటి ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. "మన దేశం -- మన కుటుంబం -- మన యోగ" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న యోగాసనాలను తమ ఇళ్లలో తల్లిదండ్రులకు నేర్పించడం విశేషంగా నిలిచింది. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి యోగా చేస్తున్న ఫోటోలను పాఠశాల యాజమాన్యానికి పంపించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ, భారతదేశంలో పుట్టిన యోగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమని అన్నారు. ప్రతి ఇంటిలో ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల నుంచి ఇళ్ల వరకు యోగా సందేశాన్ని తీసుకెళ్లిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, ప్రముఖులు అభినందించారు.

# ప్రజల సుఖ సంతోషాల కోసమే పెద్దమ్మ తల్లి బోనాలు

### ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చీకటి తిరుపతి



**లక్షెట్టిపేట, జూన్ 21(తెలంగాణ వాణి).**
ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అమ్మ వారి దీవెనలు అందరిపై ఉండేలా చూడాలని కోరుతూ పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించడం జరుగుతోందని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు చీకటి తిరుపతి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గోదావరి రోడ్డు లోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మహిళ భక్తులు ప్రత్యేక బోనాలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చీకటి తిరుపతి మాట్లాడుతూ.... సమాజంలో అందరూ బాగుండాలని కోరుతూ వర్షాకాలం ప్రారంభం ముందు అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. తొలకరి జల్లుల పలకరింపుతో రైతులు పొలాల పనుల్లో నిమగ్నయ్యే క్రమంలో సర్వ జీవ కోట్ల క్షేమాన్ని కోరుతూ ప్రత్యేక మొక్కులు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఎప్పటి లాగే ఈ ఏడాది కూడా వర్షాలు సంవృద్ధిగా కురువాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అంతకుముందు యాట పిల్లలతో డప్పు చప్పుల్ల మధ్య బోనాలతో పెద్దమ్మ తల్లి ఆలయానికి భక్తులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో. గడ్డం కొమరయ్య. చీకటి వెంకటేష్. కంకణల రాజు శిరవేణి శంకర్. ఐతర వేణి లచ్చన్న చీకటి సతీష్ . కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఉమ్మాపూర్ లో వర్షాల కురువాలని గ్రామదేవతలకు జలాభిషేకాలు



**హుస్నాబాద్ : జూన్ 21తెలంగాణ వాణి రూరల్**
ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా, వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ వర్షాలు కురవకపోవడంతో ఆందోళన చెందిన హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామస్తులు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు, పశుపక్షాదులు క్షేమంగా ఉండాలని ప్రార్థిస్తూ గ్రామదేవతలు, వనదేవతలు, హనుమంతుడు, భైరవాది గుట్టలోని కాలభైరవ స్వామికి జలాభిషేకాలు చేశారు. బండపై వరదపాశం పోసి నాలుకతో అద్దడంతో పాటు బతుకమ్మ ఆటలు ఆడి భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొప్పరి ప్రశాంత్, పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, యువతీ యువకులు, చిన్నారులు, గ్రామస్తులు ఎండను సైతం లెక్కచేయకుండా కాలినడకన పాల్గొన్నారు. ఇకనైనా సకాలంలో వర్షాలు కురిసి గ్రామాల్లో చల్లదనం నెలకొనాలని వారు ఆకాంక్షించారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు



**నిర్మల్, జూన్ 21(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ యోగ వేడుకలలో భాగంగా యోగా శిక్షకులు, ప్రతి యోగాసనం యొక్క ఉపయోగం తెలుపుతూ .. కార్యక్రమానికి హాజరైన వారితో వివిధ రకాల యోగాసనాలు వేయించారు. నేడు ప్రపంచం మొత్తం యోగాను ఆచరిస్తుందని, ప్రజలంతా నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ సాధనతో ఎన్నో రకాల మొండి వ్యాధులు కూడా నయమవుతాయని అన్నారు. యోగాతో, శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. ప్రతిరోజు కొద్ది సమయం యోగాకి కేటాయించడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని తెలిపారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో డిఇఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, నోడల్ అధికారి సత్యనారాయణరావు, ఇతర అధికారులు, సిబ్బంది, శిక్షకులు, పట్టణవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశకు చేరిన మల్లారం చెరువు అభివృద్ధి పనులు



**ఎల్లారెడ్డి జూన్ 21 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ లింగంపేట మండలం లింగంపల్లి ఖుర్ద్ గ్రామంలోని మల్లారం చెరువు పునరుద్ధరణ మరియు మరమ్మత్తు పనులు ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో వేగంగా కొనసాగుతూ చివరి దశకు చేరుకున్నాయి. వరద నష్టం మరమ్మత్తు నిధుల కింద రూ. 1.65 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు త్వరలో పూర్తికానున్నాయి. అనంతరం రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల పెరుగుదలకు, గ్రామాభివృద్ధికి ఎంతో మేలు చేకూరనుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**ఎల్లారెడ్డి, జూన్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నీలింగంపేట్ మండలం మోతె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గుండ్రెడ్డి హన్మంత్ రెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి ఆకస్మిక మృతి చెందడం విషాదకరమని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే మోతె గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, రంజిత్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని మృతుడికి నివాళులర్పించారు. కుమారుడిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు అంత్యక్రియల్లో పాల్గొని రంజిత్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.



## గ్రామీణ విత్తనశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**లక్షెట్టిపేట, జూన్ 21(తెలంగాణ వాణి).**
మండలంలోని చందారం గ్రామం సమీపంలో చందారం గ్రామ రైతు పొదుపు పరపతి, మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ విత్తనోత్పత్తి, విత్తన శుద్ధి కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంత రైతులకు నాణ్యమైన విత్తనాలు మార్కెటింగ్ కంటే తక్కువ రేటుకు సరైన ధరలకు అందించినప్పుడే రైతులకు న్యాయం చేస్తారన్నారు. సహకార సంఘం రైతులకు నాణ్యమైన విత్తనాలను తక్కువ రేటుకు అందించాలని సూచించారు.. మంచిర్యాల జిల్లాలో ఇతర నియోజకవర్గాల కంటే మంచిర్యాల నియోజవర్గం అభివృద్ధి దశలో ముందు ఉన్నదన్నారు. గతంలో పాలించిన ప్రభుత్వాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సహకార సంఘం అధికారి కరుణాకర్, వివిధ శాఖ చైర్మన్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల నాయకులు, రైతులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్షట్టిపేటలో 12వ అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలు

**లక్షెట్టిపేట జూన్ 21 (తెలంగాణ వాణి. )**



అదియోగ సాధనా కేంద్రం లక్షట్టిపేట వారి ఆధ్వర్యంలో ఆదివారం యోగ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యోగా గురువులు భగవాన్ దాస్ మాట్లాడుతూ యోగ అబ్యాస కులతో అనేక యోగా ప్రక్రియలు చేయించారు. యోగ సాధన వలన మానసిక ప్రశాంతత,ఒత్తిడి లేని జీవితం, ఆరోగ్య కరమైన జీవితం లభిస్తుందని యోగా గురువులు తెలియజేశారు అలాగే యోగ గురువులు రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. యోగ అనేది ఒక జాతికి మతానికి చెందినది కాదని ఇది మానవాళి అందరకు సంబంధించిన ఒక ఆరోగ్య కరమైన సమాజ నిర్మాణానికి ఉపయోగ పడే ఒక ప్రక్రియ అని తెలియ జేశారు యోగా ట్రైనర్ నారి శెట్టి మంగ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో అందరికీ ఆరోగ్యం అవసరం కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతిరోజు కొంత సమయం యోగాకు కేటాయించి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచనలు ఇచ్చారు అలాగే ఆది యోగ శిబిరం లక్షెట్టిపేట సభ్యులు నిత్యం యోగా ఆసనాలు నేర్పిస్తున్న గురువులకు మరియు యోగ చేయడానికి ఇంటి పైన స్థలం ఇచ్చిన శంకరయ్య కు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు చింతల శ్రీనివాస్ ప్రభాకర్ గురువయ్య రాజన్న రమేష్ చంద్రశేఖర్ బాపన్న శ్రీనివాస్ సప్తగిరి సతీష్ రాజేశం సంతోష్ సురేష్ తిరుపతి ప్రకాష్ మహిళా సభ్యులు శ్రీదేవి కల్పన నలిని స్వాతి కవిత లత పలువురు పాల్గొన్నారు

## ముంబై థానేలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### పాల్గొన్న చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి



**తెల్లాపూర్ జూన్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముంబైలోని థానే లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో తెల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన యోగా సాధన చేసి, యోగా ఆరోగ్యకరమైన జీవనానికి ఉత్తమ మార్గమని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకుని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యోగా మన భారతీయ సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచవ్యాప్తంగా దీనికి లభిస్తున్న ఆదరణ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యోగా శిక్షకులు, సామాజిక కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం, జూన్ 21 (తెలంగాణ వాణి)**
భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలం చిన్న బండిరేవు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులకు కృతజ్ఞతలు తెలిపారు. గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేయగా, అనంతరం దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కి ఘన సన్మానం



**వనపర్తి , జూన్ 21, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
: వనపర్తి పట్టణంలోని జంగిడిపురం కాలనీ అభివృద్ధి, ప్రజా సేవలతో పాటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న వనపర్తి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నక్క మహేష్ ని జంగిడిపురం కాలనీ పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు కురుమన్న , ప్రధాన కార్యదర్శి శ్రీ రఘునాథ్ రెడ్డి , వినోద్ జాగృతి కళాశాల యజమాని రిటైర్డ్ డి ఈ , శ్రీ రామ్ రెడ్డి రిటైర్డ్ హెచ్ఎం, శ్రీ మద్దిలేటి అర్ఐ, తిరుపతయ్య యాదవ్ అర్ఐ, భానుప్రకాష్ పాల్గొని నక్క మహేష్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ మునుముందు ప్రజా క్షేత్రంలో ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు . ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ జంగిడిపురం కాలనీ అభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి మా హృదయపూర్వక సన్మానం. ప్రజా సమస్యల పరిష్కారం, కాలనీ సంక్షేమం కోసం మీరు నిరంతరం చేస్తున్న సేవలు ఆదర్శ ప్రాయమైనవి అని పేర్కొన్నారు.ఈ సన్మానం జంగిడిపురం కాలనీ ప్రజలు నక్క మహేష్ సేవలకు అందించిన గుర్తింపుగా నిలిచిందని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## హుజూరాబాద్ బస్టాండ్‌ను సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుజురాబాద్,జూన్ 21,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం హుజూరాబాద్ బస్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, వారి సమస్యలు, అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.హుజూరాబాద్ బస్టాండ్ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, మండల మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం, నిత్యవసర వస్తువులు పంపిణీ ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**ఏన్కూర్, జూన్ 21 (తెలంగాణ వాణి)**
సమాజంలో నిరుపేదలకు, గిరిజనులకు వైద్య సేవలతో పాటు నిత్యావసరాలు అందిస్తూ ఆదుకోవడం అభినందనీయమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. ఫాదర్స్ డేను పురస్కరించుకొని, ఏన్కూర్ మండల కేంద్రంలోని గాయత్రి హాస్పిటల్ ఆవరణలో గాయత్రి హెల్పింగ్ హ్యాండ్స్ ప్రముఖ గ్రామీణ వైద్యులు కొలిశెట్టి నరేష్-రాజేశ్వరి దంపతులు కలిసి తండ్రి కొలిశెట్టి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం సందర్భంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని, నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, కొత్త మేడిపల్లి గిరిజన గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గిరిజన పిల్లల విద్యాభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నూతన పాఠశాలను ఏర్పాటు చేయిస్తామని, ఇప్పటికీ చీకటిలో మగ్గుతున్న ఆ గ్రామానికి సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తామని ప్రకటించారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందిస్తూ నిత్యం సేవానిరతిని చాటుకుంటున్న ఆర్ఎంపి డాక్టర్ కొలిశెట్టి నరేష్



సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆర్ఎంపి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ ఉచిత శిబిరంలో వందలాది మంది రోగులకు డాక్టర్ ఆసిఫ్ అలీ తో పాటు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ



చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు ,వైరా మాజీ మున్సిపల్ చైర్మన్ జైపాల్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి తంబర్ల సామేలు, ఏన్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, ఏన్కూర్ మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, ముళ్లపాటి సీతారాములు చింతనబోయిన సీతారాములు, నరేష్ జాదవ్, నాగరాజు, చందమామ నరసింహా రావు సుంకర వెంకట నర్సయ్య, గోవిందు వెంకటేశ్వర్లు పంతగాని నరేష్,సాయి రోహిత్ మండల ఎంపీటీసీలు, సర్పంచులు తదితర స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవ కార్యక్రమం

**చౌటుప్పల్, జూన్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ కోర్టు ప్రాంగణంలో యోగాడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతదేశపు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరి పరమేష్ మాట్లాడుతూ దయానందన జీవితంలోయోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, మన శరీరం, మనస్సు మరియు ఆత్మను సమతుల్యం చేసే గొప్ప భారతీయ సంస్కృతి సంపద నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలి అన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబం



ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, యువతతో పాటు అన్ని వయసుల వారు యోగ సాధన ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి , సహాయ కార్యదర్శి మక్తల్ నరసింహ, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాష ,మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ , బాల్యం వెంకట చలపతి, న్యాయవాదులు జక్కర్తి శేఖర్, చామట్లజంగయ్య, సూపర్నెంట్ ఖదీర్, కోర్టు సిబ్బంది ఉమర్ ,శ్రీధర్ రెడ్డి, రమేష్, భరత్, స్వాతి ,వంశీ, ఉదయ్ ,శంకర్ , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్‌డిపిఐ కమిటీని నియమించారు



**హైదరాబాద్/ శేరిలింగంపల్లి జూన్21(తెలంగాణవాణి విలేకరి )**
హైదరాబాద్, జూన్ 21, 2026: సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్‌డిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీని ఆదివారం హైదరాబాద్ ఆఫీస్ పేటలోలో ఘనంగా ప్రారంభించారు. పార్టీ స్థాపన దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ఎస్‌డిపిఐ జాతీయ ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీపాల్గొన్నారుపార్టీ గత 17 సంవత్సరాల పోరాట ప్రస్థానాన్ని,18వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పార్టీ సాధించిన విజయాలను ప్రస్తావించారు. గ్రామ. వార్డు. పంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిల్లో ప్రజా సమస్యలపై పోరాడుతూ ఎస్‌డిపిఐ ఎన్నికల విజయాలను సాధించిందని పేర్కొన్నారు.దేశీయ,అంతర్జాతీయ రాజకీయ పరిణామాలపై మాట్లాడిన ఆయన,ముఖ్యంగా పాలస్తీనా అంశం ఇజ్రాయెల్‌తో భారతదేశ సంబంధాలపై ఆందోళన వ్యక్తం చేశారు.అధికార భయంతో రాజకీయ నాయకులు పార్టీలు మారడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ముస్లింలు మైనారిటీలలో భయాన్ని సృష్టించి కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల లబ్ధి పొందుతున్నాయని విమర్శించిన ఆయన. ఎస్‌డిపిఐ మాత్రం న్యాయం సమానత్వం ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందన్నారుప్రజా ఉద్యమాలు ఆందోళనల ద్వారా మార్పు తీసుకురావడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.సాహిబా మినాయ్ మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో మరింత ముందుక రావాలని పిలుపునిచ్చారు. మహిళల భాగస్వామ్యం లేకుండా రాజకీయ మార్పు సాధ్యం కాదని పేర్కొన్నారు. మహిళల హక్కులు, సాధికారత సమానఅవకాశాల కోసం ఎస్‌డిపిఐ కట్టుబడి ఉందని తెలిపారు.ఎస్‌డిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రియాజ్ ఫరంగిపేటె మాట్లాడుతూ తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ రాజకీయాల్లో ఎస్‌డిపిఐ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కేవలం నాయకుల మార్పు మాత్రమే జరిగిందని, మైనారిటీల జీవన పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రాలేదని విమర్శించారు. శాసనసభ, పార్లమెంట్‌లలో మైనారిటీల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని తెలియజేశారు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎస్‌డిపిఐ కట్టుబడి ఉందన్నారు.జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యుడు మాట్లాడుతూ కొత్త తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి అభినందనలు తెలిపారు.త్వరలో మరో ఐదు రాష్ట్రాల్లో కూడా కొత్త కమిటీలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు.నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మన్సూర్ షా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజల మద్దతుతో తెలంగాణలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు. జూన్ 21, 2026 తెలంగాణ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ దినంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం. ప్రజాస్వామ్య పరిరక్షణ సంస్థాగత బలోపేతానికి సంబంధించిన పలు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు.నూతనంగా ప్రకటించిన ఎస్‌డిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీసయ్యద్ మన్సూర్ షా రాష్ట్ర అధ్యక్షుడుఅలీం ఖాన్ ఫలాకీ ఉపాధ్యక్షుడుఅఫ్ఘాన్ బిన్ అల్కోమాన్ ప్రధాన కార్యదర్శిమౌలానా అబ్దుల్ సమద్.ప్రధాన కార్యదర్శిమహమ్మద్ జమీలుద్దీన్. కార్యదర్శిముఫ్తీ ఇర్ఫాన్ సాత్రీ.కార్యదర్శిమహమ్మద్ మునీబ్. ఖజాంచిఅడ్వకేట్ షేక్ మహమ్మద్ ఆబిద్ ముఫ్తీ అబ్దుల్ కైఫ్ అస్రార్.అబ్దుల్ అజీజ్ బషీర్ కె. గద్వాల్ అడ్వకేట్ నాసిర్ ఖాలిద్ సాజిద్ షేక్ జతియాల్ కార్యక్రమం చివరలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఫ్ఘాన్ బిన్ అల్కోమాన్ వందన సమర్పణ చేసి,జాతీయ నాయకత్వానికి, అభినందనీయం ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**జమ్మికుంట,జూన్ 21, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
జమ్మికుంట పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరిం??చుకుని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో యోగా గురువు దాసరి రవీందర్ నేతృత్వంలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా భారతదేశానికి వేల సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప సంప్రదాయమని అన్నారు. ప్రాచీన కాలంలో యోగులు, ఋషులు యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసం సాధించవచ్చని ప్రపంచానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. అయితే విదేశీ పాలనలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాలను నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని వారు పేర్కొన్నారు. యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రపంచ దేశాలకు తెలియజేసి, ఐక్యరాజ్యసమితి ద్వారా జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటింపజేయడంలో నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు యోగాను ఆరోగ్యకర జీవనశైలిలో భాగంగా స్వీకరించి, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని, యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి యోగా గురువు దాసరి రవీందర్ పలు యోగా ఆసనాలు, ప్రాణాయామ విధానాలను ప్రదర్శించి వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, ఆకుల తిరుపతి, కొండ్లె నగేష్, రాకేష్ ఠాకూర్, రమారెడ్డి, గంగాభవాని, పల్లపు రవి, నసీరుద్దీన్, బల్సుకూరి రాజేష్, అప్పాల రవీందర్, యాంసాని సమ్మయ్య, గండికోట సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**చౌటుప్పల్, జూన్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి లో ఆదివారం బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజురత్నం, నిమ్మల అచ్చయ్య గౌడ్,రావుల ముత్యాలు, లింగస్వామి, బొలెమోని శ్రీకాంత్, కేతరాజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవ కార్యక్రమం



**చౌటుప్పల్, జూన్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మండలం లింగోటం గ్రామంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం సర్వేజన సుఖినో భవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. యోగా గురువు పాలకూర పాండు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన శారీరకంగా మానసికంగా ప్రశాంత చేకూరుతుందని అన్నారు. యోగ గురువులు అల్చం పాపయ్య గౌడు ,పాలకూర హరీష్ యోగా సాధకులు వసంత , గోదా గోవర్ధన్ ,జిల్లా బిక్షపతి ,సుజాత , గంజి గణేష్ , మిరి యాల శారదమ్మ, కృష్ణవేణి, గ్రామ ప్రజలు, వృద్ధులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చౌటుప్పల్, జూన్ 21 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పైలాన్ పార్క్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. యునాని వైద్యాధికారి డాక్టర్ రోజ్ మేరీ యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగ, ధ్యాన సాధనతో శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ యోగాసనాలు, ధ్యానం చేసే పద్ధతులను ఈ ఉత్సవంలో పాల్గొన్న వారికి నేర్పించారు. కార్యక్రమంలో ఆయుష్ ప్రకృతి వైద్యశాల యోగ శిక్షకురాలు అశ్విని, విశ్రాంత సామాజిక ఆరోగ్య అధికారి శ్రీరాములు, యోగ సాధకులు పాలకూర్ల సాత్విక్ గౌడ్, వీ. ఝున్సీ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా పన్యాల శ్రీధర్ రెడ్డి ఎన్నిక




**చిగురుమామిడి జూన్ 21 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం,చిగురుమామిడి:పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా,పాల కేంద్రం అభివృద్దె లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని పాల కేంద్రం అధ్యక్షుడు పన్యాల శ్రీధర్ రెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని కరీంనగర్ డెయిరీ జనరల్ బాడీ సమావేశం ఆదివారం మేనేజర్ చింతపూల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడిగా పన్యాల శ్రీధర్ రెడ్డిని,డైరెక్టర్లుగా పోతర్ల శివాంజనేయులు, మడమడకల మాధవరెడ్డిని ఎన్నుకున్నట్లు మేనేజర్ నాగయ్య తెలిపారు. అనంతరం మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ రైతులు మేలైన జాతికి చెందిన గేదెలను,ఆవులను కొనుగోలు చేసి పాల ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. కరీంనగర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటుందన్నారు. పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను కరీంనగర్ డైరీ అమలు చేస్తుందని గుర్తు చేశారు.5వందల లీటర్ల పాల ఉత్పత్తిని వెయ్యి లీటర్లకు పెంచాలని సూచించారు.పాల ఉత్పత్తిదారులకు కూల్ వాటర్ క్యాన్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ అప్పాల మల్లయ్య,డైరెక్టర్లు పెనుకుల సంపత్,చొప్పదండి సుధాకర్,పొన్నం బాలయ్య, పోతరవేణి అనిల్,మల్లం కుమారస్వామి,పోలోజు రజిత,పెనుకుల స్వప్న,పాల కేంద్రం కార్యదర్శి చకిలం శ్రీనివాస్,టెస్టర్ మల్లం శ్రీనివాస్ తోపాటు పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

**వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బొల్లి స్వామి**



**ధర్మారం:జూన్ 21(తెలంగాణ వాణి )**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మారం మండల కేంద్రంలోని సలంద్రి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గత 12 సంవత్సరాలుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో యోగా దేను ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటున్నామన్నారు . వాకర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతూ.. యోగాను కేవలం ఒక రోజుకే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా మార్చుకోవాలని కోరారు. డిప్రెషన్ తగ్గించడంలో ఒత్తిడిని నియంత్రించడంలో యోగ ఎంతో మేలు చేస్తుందని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా సలందరి వాకర్ అసోసియేషన్ చేస్తున్న సేవలు నడువు నడిపించు అనే కార్యక్రమాన్ని ప్రతిరోజు నడక ద్వారా యోగా ఫిట్నెస్ సేవలందిస్తున్నరు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ లు దేవి రాజలింగు, బొమ్మవరపు వేణుగోపాలరావు, మల్లేశం, అనంతరం యోగ అభ్యాసకులతో కలిసి తెలంగాణ క్రీడా ప్రాంగణం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ తీశారు, ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ జిల్లా సభ్యులు, ద్యాగటి కొమరయ్య, చింతపండు నర్సింగం, జైన రాజమౌళి, శ్రీనివాస్ గుంటుకూ, బొమ్మవరపు వేణుగోపాల్ రావు, సతీష్ , బిజెపి మండల అధ్యక్షుడు తీగుల్ల సతీష్ రెడ్డి, మామిడి శెట్టి శ్రీనివాస్,బైకాని కుమార్, ఎలగందుల అశోక్, మామిడి శెట్టి శ్రీనివాస్, కేతిరెడ్డి జనార్దన్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వన్నెల బాల్ రెడ్డి, రవి, చెనెల్లిమల్లేశం, బొల్లం మల్లేశం, పెంచాల శ్రీధర్, వోద్నల శంకరయ్య, పులి విటల్ పాల్గొన్నారు,

## ఎస్బీఐ లైఫ్ ఆఫీసులో ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు



**హుజురాబాద్, జూన్ 21, (తెలంగాణ వాణి ప్రతినిధి ) :**
హుజురాబాద్ పట్టణంలోని ఎస్బీఐ లైఫ్ ఆఫీసులో ఆదివారం ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేసిన ఐదుగురు తండ్రులను లైఫ్ మిత్ర తవటం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్బీఐ డివిజనల్ సీనియర్ మేనేజర్ సతీష్, యూనిట్ మేనేజర్ బి.రమేష్ మాట్లాడుతూ కుటుంబంలో తండ్రుల పాత్ర ఎంతో కీలకమైందని, వారి బాధ్యతలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కుటుంబ భద్రత, భవిష్యత్ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందాలని సూచించారు.సన్మానం పొందిన వారిలో కడవెరువు సత్యం, వోడ్నాల రామకృష్ణ, మంచికట్ల సమ్మయ్య, సందుపట్ల సదానందం, రాజు ఉన్నారు. కార్యక్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది, పలువురు తండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ సదస్సు వేదిక మార్పు

**టిబిజికె ఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 21 (తెలంగాణ వాణి)**



రేపు సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన సింగరేణి పరిరక్షణ సదస్సు వేదికను కొత్తగూడెం క్లబ్బుకు మార్చడం జరిగిందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. వారితోపాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్, సండ్ర వెంకట వీరయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి తదితర బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. కావున టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక సోదరులు, డీఎల్ఆర్ కార్మికులు, బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

# ఈవో రమాదేవిపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

- **కులం పేరుతో అవమానించారంటూ మోచీ సంఘం అధ్యక్షుడి ఆవేదన**
- **న్యాయం చేయాలంటూ జాతీయ ఎస్సీ కమిషన్‌కు ముత్యం వినతి**

**వేములవాడ,జూన్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి సహా పలువురు ఆలయ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మోచీ సంఘం అధ్యక్షుడు కొండ్లెపు ముత్యం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుడి వివరాల ప్రకారం భీమేశ్వర ఆలయం ఎదురుగా కొబ్బరికాయల దుకాణం నిర్వహిస్తున్న తనను గత నెల రోజులుగా దుకాణం తొలగించాలని ఆలయ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు.జూన్ 18న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఈవో రమాదేవి



ఆదేశాలతో సుమారు 30 మంది ఆలయ సిబ్బంది తన దుకాణం వద్దకు వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు.ఈ సందర్భంగా తనను కులం పేరుతో దూషించడంతో పాటు అవమానించారని,అనుమతి లేకుండా తన దుకాణంలోకి ప్రవేశించి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని ముత్యం ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈవో రమాదేవి, ఏఈవో శ్రావణ్, సూపరింటెండెంట్ నూగూరి నరేందర్, రామ్‌కిషన్‌రావు, భగవంతరావు, జయకుమారి, రాజేందర్, భరత్, గంగిశెట్టి సాయి, మరికొంత మంది దేవాలయ సిబ్బంది, పేర్లు తెలియని ఎస్పీఎఫ్ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై ఇప్పటికే వేములవాడ పట్టణ సీఐ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, జిల్లా ఎస్పీలకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘటన సమయంలో పలువురు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని పేర్కొంటూ, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరారు.

# పటాన్ చెరులో అంగరంగ వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**పటాన్ చెరు, జూన్ 21 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పటాన్ చెరు నియోజకవర్గంలో ఆదివారం యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఉదయం 6.30 గంటల నుంచి 9 గంటల వరకు పతంజలి యోగ సమితి శిక్షకుల ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. దాదాపు రెండున్నర గంటల పాటు వివిధ యోగా భంగిమలను ప్రదర్శిస్తూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో అనారోగ్యకర జీవనశైలి కారణంగా ప్రజలు అనేక శారీరక, మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. యోగా ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇది సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. యోగాకు కులం, మతం, ప్రాంతం, జాతి అనే భేదాలు లేవని, ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని ఆయన అన్నారు. మానసిక




ప్రశాంతతతో పాటు ఆరోగ్యకరమైన జీవనానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. డ్రగ్స్ వినియోగంపై ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, విద్యార్థి దశ నుంచే మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజం నుంచి డ్రగ్స్‌ను పూర్తిగా వెలివేయాలని, ప్రతి పౌరుడు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

**ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి**
ప్రత్యేక తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు



అర్పించారు. అనంతరం ఐశ్వర్య నృత్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పతంజలి యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పస్పరి శివుడు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, యోగా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతుల పెళ్లి రోజు వేడుకలు

- **పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానాలు చేసిన అభిమానులు.**
- **కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసిన రవిచంద్ర-విజయలక్ష్మీ.**
- **తెలిపిన సన్నిహితులు,పలువురు ప్రముఖులు.**
- **కోలాహలంగా మారిన హైదరాబాద్ క్యాంప్ ఆఫీస్.**

**హైదరాబాద్:జూన్ 21 (తెలంగాణ వాణి)**
వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీల పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం వేడుకలు జరిగాయి. రవిచంద్ర-విజయలక్ష్మీల పెళ్లి రోజు సందర్భంగా కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు-కోడలు నిఖిల్ చంద్ర-అనీలలు వారి చేత ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివా సంలో కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాం క్షలు చెప్పారు.ఈ సందర్భంగా రవిచంద్ర చెల్లెలు శీలం లక్ష్మీ, సన్నిహితులు మోహన్ యశ్వంత్ పాటిల్,సుమిత అరుణ్ సింగ్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డిలు పుణ్య దంపతులకు హృదయపూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. రవిచంద్ర తన పెళ్లి రోజు సందర్భంగా ఆదివారం ఉదయం జూబ్లీహిల్స్ లోని శ్రీవెంకటేశ్వర స్వామి (తిరుమల-తిరుపతి దేవస్థానం) ఆలయాన్ని సందర్శించారు.ఈ సంద ర్భంగా ఆయన స్వామి వారిని



దర్శించుకుని తన గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు వేద పండితులు సాదర స్వాగతం చెబుతూ శాలువాతో సత్క రించి ఆశీర్వచనాలు పలి కారు,స్వామి వారి తీర్థ ప్రసాదాలు బహుకరించారు. అలాగే,



ఎంపీ రవిచంద్ర తనకు చదువు చెప్పిన గురువు ఒద్దిరాజు దశరథ రామయ్య ఆశీస్సులు అందుకున్నారు. పార్లమెంట్ సభ్యులు సుభాష్ కుంతియ (ఒడిషా) రవిచంద్ర ను శాలువాతో సత్కరించి హృదయపూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ కుంతియ, తన గురువు దశరథ రామయ్యలను ఎంపీ రవిచంద్ర శాలువాలు కప్పి సన్మానించారు.

**భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించిన అభిమానులు**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 39వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు రవిచంద్ర యువసేన సభ్యులు వారి గోత్రనామాలతో భద్ర కాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనంతో పాటు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం:కలెక్టర్ చిత్రా మిశ్రా

**పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం.**

**కరీంనగర్:జూన్ 21 (తెలంగాణ వాణి ప్రతినిది)**
జిల్లాలో నిర్వహించిన నీట్ --2026 పరీక్ష ప్రశాంత వాతా వరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ చిత్రా మిశ్రా,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సంయు క్తంగా పర్యవేక్షించారు. జిల్లాలోని కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్,కేంద్రీయ విద్యాల యంలో పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఏర్పా ట్లు,భద్రతా చర్యలను పరిశీలించారు.పరీక్షా కేంద్రా ల్లో అభ్యర్థుల ప్రవేశం,ద్విస్థా యి భద్రతా తనిఖీలు,సీసీ కెమెరాల పర్యవేక్షణ,బయో మెట్రిక్ ధృవీకరణ,తాగునీరు, విద్యుత్ సరఫరా,వైద్య సదుపాయాలు,పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాల ను సమీక్షించారు.పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా,ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు,సిబ్బంది సమన్వ యంతో పనిచేయడం వల్ల నీట్ పరీక్ష విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టా మని చెప్పారు.పరీక్ష ప్రశాంత మైన వాతావరణంలో జరిగేం దుకు సహకరించిన వారంద రికీ కృతజ్ఞతలు తెలిపారు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ,పరీక్ష పారద ర్శక నిర్వహణకు అవసర మైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని,విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకు న్నామని పేర్కొన్నారు.

జిల్లాలోని మొత్తం ఏడు పరీక్షా కేంద్రాల్లో 3,001 మంది అభ్యర్థులకు గాను 2,661 మంది హాజరుకాగా,340 మంది గైర్హాజరయ్యారు.

కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాల -- 744 మందికి గాను 662



మంది హాజరు, 82 మంది గైర్హాజరు.

ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల -- 720 మందికి గాను 651 మంది హాజరు, 69 మంది గైర్హాజరు.

అలుగునూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ -- 408 మందికి గాను 359 మంది హాజరు,49 మంది గైర్హాజరు.

కేంద్రీయ విద్యాలయం -- 361 మందికి గాను 316 మంది హాజరు,45 మంది గైర్హాజరు.

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల -- 312 మందికి గాను 278 మంది హాజరు, 34 మంది గైర్హాజరు.

మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల -- 288 మందికి గాను 251 మంది హాజరు, 37 మంది గైర్హాజరు.

టీజీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల జూనియర్ కళాశాల, చింతకుంట -- 168 మందికి గాను 144 మంది హాజరు, 24 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ



అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిం టెండెంట్లు,పోలీసు అధికా రులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొ న్నారు.






## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**ములకలపల్లి జూన్ 21 (తెలంగాణ వాణి)**

మండల పరిధిలోని మాదారంగ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం వెంకటేశ్వర కాలనీకి చెందిన దూడల సాయి ప్రకాష్ తన భార్య దూడల సంధ్య, కుమారుడు దూడల మోక్షిత్, తల్లి దూడల జ్యోతితో కలిసి ములకలపల్లిలో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో మాదారం అటవీ ప్రాంతానికి చేరుకోగానే సాయి ప్రకాష్ నడుపుతున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయి ప్రకాష్, భార్య సంధ్య, కుమారుడు మోక్షిత్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తల్లి దూడల జ్యోతికి తీవ్ర రక్త గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహరం

**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం, జూన్ 21 (తెలంగాణ వాణి)**

మొహరం పండుగ త్యాగానికి, సత్యానికి నిదర్శనమని, ఈ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ చాటిచెప్పాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ నెల 26న జరగనున్న మొహరం పండుగను పురస్కరించుకుని జరుగుతున్న ప్రత్యేక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాల నేపథ్యంలో ఆదివారం పాత కొత్తగూడెంలోని హజరత్ అలీ అబ్బాస్ ఆషూర్ ఖానా ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ... మొహరం పండుగ రోజుల్లో నిర్వహించే ప్రత్యేక పూజల వల్ల సమాజంలో శాంతి సౌభాగ్యాలు వికసిస్తాయని, లోకకల్యాణం జరుగుతుందని ఆకాంక్షించారు. ఈ వేడుకలు గంగా-జమునా తెహజీబ్‌కు, మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. పవిత్రమైన ఈ రోజుల్లో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి మానవుడికి మానసిక ప్రశాంతత లభిస్తుందని, సమాజంలో ఐక్యత పెరుగుతుందని వివరించారు. ఆషూర్ కనా కమిటీ నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో నయీమ్ ఖురేషి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పడాల భవాని, రామారావు, సాంబిరెడ్డి, ఇమ్రాన్, జమాలుద్దీన్, మొహమ్మద్ అలీ, జడల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం-జగ్గయ్యపేట రోడ్డును జాతీయ రహదారిగా ప్రకటించండి

**కేంద్ర, రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రులకు లేఖలు సమర్పించిన ఎమ్మెల్యే కూనంనేని**

**కొత్తగూడెం, జూన్ 21 (తెలంగాణ వాణి)**



కొత్తగూడెం నుండి తల్లాడ మీదుగా జగ్గయ్యపేట వరకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించి అభివృద్ధి చేయడం ఎంతో అవసరమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ మేరకు న్యూఢిల్లీలో రోడ్డు రవాణా, హైవేస్ కేంద్ర మంత్రి నితిన్ జైరాం గడ్కరిని, రాష్ట్ర రాజధానిలో రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి ఆయన లేఖలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుమారు వంద కిలోమీటర్ల పొడవు కలిగి, కొత్తగూడెం (ఎన్ హెచ్-30) - వైరా - జగ్గయ్యపేట (ఎన్ హెచ్-65) లను అనుసంధానించే ఈ రహదారి తెలంగాణలోని ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య, వ్యవసాయ మరియు గిరిజన ప్రాంతాలను కలిపే వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన రాష్ట్ర రహదారి అని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి, కేటీపీఎస్, నవభారత్, బిటిపిఎస్, హెవీ వాటర్ ప్లాంట్ లాంటి అనేక ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఉండటం వల్ల ఇది ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఉందన్నారు. ఈ రోడ్డు పాల్వంచ, అశ్వాపురం, మణుగూరు లాంటి పారిశ్రామిక ప్రాంతాలను కలపడమే కాకుండా, అంతర్జాతీయ పుణ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకోవడానికి భక్తుల మార్గాన్ని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. దీనిని జాతీయ రహదారిగా మార్చడం వల్ల తూర్పు, మధ్య తెలంగాణ మధ్య రవాణా మెరుగై, బొగ్గు రవాణా సులభతరమవుతుందని, గ్రామీణ ప్రాంతాల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. జగ్గయ్యపేట వద్ద ఎన్ హెచ్-65 కి అనుసంధానం కావడం ద్వారా ప్రధాన మార్కెట్లకు లింక్ ఏర్పడుతుందని, ప్రాధాన్యత ప్రాతిపదికన ఈ నవీకరణ పనులను చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను అయన సమర్పించిన లేఖలో పేర్కొన్నారు.

## 6వ బెటాలియన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 21 (తెలంగాణ వాణి):**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చాతకొండలోని 6వ బెటాలియన్ పరేడ్ మైదానంలో శనివారం ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమాండెంట్ రమణ మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడే భారతీయ ప్రాచీన సంప్రదాయమని తెలిపారు. నిత్య జీవితంలో యోగాను దినచర్యగా అలవర్చుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించవచ్చని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగంలో విధి నిర్వహణ సందర్భంగా ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దినచర్యలో భాగం చేసుకుంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకులు యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం ప్రాముఖ్యతను వివరించి పోలీసు సిబ్బందితో యోగా సాధన చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా పొందవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ కె. శంకర్, ఆర్ఐలు సి.హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, బి. జానయ్య, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య సంపద: డివైఎస్ఓ శ్రీనివాస్

**ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.**

**కరీంనగర్:జూన్ 21 (తెలంగాణ వాణి)**

ప్రపంచా నికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం కరీంనగ ర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఘనంగా నిర్వహించిన కార్య క్రమంలో డివైఎస్ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యోగా భారత దేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ప్రాచీన వారసత్వమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు,జీవన విధానానికి ప్రతీకగా నిలిచిన యోగా ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో భాగమైందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు లభిస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గర్వకార ణమన్నారు.యోగాను దినచర్యలో భాగంగా చేసు కొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత జీవనశైలి మార్పుల కారణంగా వెన్నునొప్పి, మెడనొప్పి,మోకాళ్ల నొప్పులు, రక్తపోటు,మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇటువంటి సమస్యలను నివారించడం లో యోగా,ప్రాణాయామం, ధ్యానం కీలక పాత్ర పోషిస్తా యని అన్నారు. యోగా సాధనకు ప్రత్యేక పరికరాలు,ఖరీదైన జిమ్‌లు లేదా పెద్ద ప్రదేశాలు అవసరం లేదని,ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి యోగా చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా మహిళలు,



కుటుంబ సభ్యులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వయస్సుతో సంబంధం లేకుండా క్రమశిక్షణతో యోగా సాధన చేస్తే శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుం దని పేర్కొన్నారు. విద్యార్థులకు యోగా,ప్రాణా యామం,ధ్యానం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ,అనులోమ- విలోమ,భ్రమరి వంటి ప్రాణాయామాలు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు చదువులో మెరుగైన ఫలి తాలు సాధించేందుకు దోహదపడతాయని తెలి పారు.కరోనా తర్వాత యోగాకు మరింత ప్రాచుర్యం లభించిందని తెలిపారు.ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవా లని సూచించారు. ఈ సందర్భంగా




విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ఆసనాలు ఆకట్టుకున్నాయి.అనంతరం రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకా రులను ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నందెల్లి మహిపాల్,గసిరెడ్డి జనార్దన్ రెడ్డి,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి.రమేష్ రెడ్డి,జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కన్న కృష్ణ,గుంటి రామకృష్ణ,పెటా' అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాబు శ్రీనివాస్,ఆడెపు శ్రీనివాస్,యోగా కోచ్ లు వి.కిష్టయ్య,మల్లికా పి స్వరూప చారి కోటేశ్వరరావు ఆనంద కిషోర్ ప్రశాంత్ రాజమౌళి వీణ వాణి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కోచ్ లు వ్యాయామ ఉపాధ్యాయు లు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సిబ్బంది,క్రీడాకా రులు,విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు

# గౌతమ్‌పూర్ కాలనీ వ్యాయామశాల పునరుద్ధరించాలి

**ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు వినతిపత్రం అందజేసిన ఉద్యోగులు**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 21 (తెలంగాణ వాణి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని గౌతమ్‌పూర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన వ్యాయామశాలను పునరుద్ధరించాలని కోరుతూ సింగరేణి ఉద్యోగులు, వ్యాయామశాల సభ్యులు ఆదివారం ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామశాల ప్రారంభమై చాలా సంవత్సరాలు అయిందని, పురాతనమైన బిల్డింగ్ పైకప్పు పెచ్చులు ఊడి జిమ్ చేసేటప్పుడు మీద పడుతున్నాయని తెలిపారు. 25 ఏళ్లుగా వాడుతున్న పరికరాలు



పూర్తిగా పాతబడి వర్షానికి తుప్పు పట్టాయని, వాటి స్థానంలో కొత్త పరికరాలు ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎండి రజాక్, గతంలోనే యాజమాన్యానికి వ్యాయామశాలపై రిప్రెంటేషన్ ఇచ్చామని, ఈ సమస్యను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ శాలెం రాజు దృష్టికి తీసుకెళ్లి రిపేర్లు చేయించేలా చూస్తానని హామీ ఇచ్చారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా వ్యాయామం, అథ్లెటిక్స్‌లో చురుగ్గా పాల్గొంటే మిలిటరీ, పోలీస్ డిపార్ట్‌మెంట్లు, పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుంది" అని రజాక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు చిలుక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, మల్లికార్జున్, నాయకులు చందులాల్, కట్ట నరసింహరావు, దిల్దార్ ఖాన్, శ్రీకాంత్ శర్మ, జక్కుల సత్యనారాయణ, కాసర్ల సంపత్, వ్యాయామశాల సభ్యులు జి.వెంకటేశ్వర్లు, ఎం.శాంతి, పి.మల్లికార్జున్, ఎం.రవి, భాను ప్రసాద్, అభిషేక్, ఋషి కుమార్, ప్రేమ్, భానుతేజ, విగ్నేష్, వెంకట్, శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా పోరాడుదాం సింగరేణి కాపాడుకుందాం

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు "మంద"**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 21 (తెలంగాణ వాణి)**

ఐక్యంగా పోరాడి సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు కార్మిక సంఘాల కతీతంగా ఐక్యంగా పోరాడేందుకు ముందుకు రావాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. ఆదివారం కొత్తగూడెంలోని మంచికంటి భవన్లో జరిగిన ఎంప్లాయిస్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాలకులు చేసిన చర్యలతో సింగరేణి ఆర్థిక ఇబ్బందులకు గురవుతుందన్నారు. అంతేగాక ఉద్యోగులకు, కార్మిక వర్గానికి జీతాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి తీసుకువచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వ ప్రజా పాలకులు తమ అవసరానికి వాడుకుని ఇప్పుడు సింగరేణిని బధనాం చేసే విధంగా మాట్లాడుతూ తమ ఉనికి చాటుకునే ప్రయత్నం చేయడం సరైనది కాదు అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతున్న రాజకీయ నాయకులు ఒకవైపు, సంస్థను అభివృద్ధి పరంగా ముందుకు తీసుకువెళ్లే అధికారులు వారి సమస్యల కోసం నిరసిస్తూ రోడ్లపైకి రావడం సరైందికాదన్నారు. అలాగే మరోవైపు కార్మికులు మెడికల్ బోర్డు, పని ముట్ల కొరత, సంస్థ భవిష్యత్తు కోసం బెంగపడుతూ ఆందోళనలు చేస్తున్న తరుణంలో సింగరేణిలో వాటాదారులైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం




దొంగే దొంగా దొంగా అని అరిచినట్లు ఉందని వ్యాఖ్యానించారు. వీరితోపాటు ప్రతిపక్షాలు జతకట్టి అధికార పక్షాలను విమర్శిస్తూ ఉనికి చాటుకుంటూ సింగరేణి పేరు ప్రతిష్టలు పోగొట్టడం సరికాదన్నారు. సంస్థ ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి సిఐటియుగా హైదరాబాద్ విద్యుత్ సౌధా వద్ద ధర్నా చేసిన ఫలితంగా డబ్బులు ఇవ్వడానికి విద్యుత్ సంస్థలు సానుకూలత వ్యక్తం చేసినా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకాలు మోపుతూ బకాయిల డబ్బులు ఇవ్వకపోవడం సరైనది కాదని పేర్కొన్నారు. వెంటనే సంస్థకు రావాల్సిన బకాయిలు ఇప్పించి కార్మికుల, అధికారుల సమస్యలను పరిష్కరించి ఆర్థికంగా సంస్థను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము. సింగరేణి సంస్థను గత పాలకులు ఎవరూ కూడా వేలు పెట్టడానికి సాహసం చేయలేదని కానీ నేటి పాలకులు బంగారు బాతు గుడ్డు లాంటి సంస్థను ఒకేసారి కోసుకొని తినేలాగా చూస్తూ పాలనలో జోక్యం చేసుకోవడం వల్లనే నేడు అధికారులు కూడా సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దంటూ రోడ్డు పైకి వస్తున్న తీరే నిదర్శనం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంస్థ ఉన్నత అధికారులు రాజకీయ నాయకుల జోక్యానికి తలొగ్గకుండా ఉంటూ సంస్థను బ్రతికించుకునే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో సింగరేణి రక్షణ కొరకు అన్ని యూనియన్లు అన్ని పార్టీలు కలిసి ఐక్యంగా పోరాడితేనే తెలంగాణలో అతిపెద్ద పరిశ్రమ అయిన సింగరేణిని కాపాడుకుంటామని లేని పక్షంలో కార్మికులు మనల్ని క్షమించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు సంవత్సరానికి 500 కోట్లు ఇస్తే వారికి కనీస వేతనం 26,000 చెల్లించటానికి అవకాశం ఉన్న కూడా అట్టి డబ్బులు కేటాయించటానికి సంస్థ దగ్గర డబ్బులు లేవని రు.50 వేల కోట్ల రూపాయలు చెల్లిస్తే ఇది కూడా కాంట్రాక్ట్ కార్మికుల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి మనుగడ కోసం, కార్మికుల భవిష్యత్తు కోసం పూనుకోవాలని అందుకు కావలసిన ఐక్య కార్యాచరణ అన్ని యూనియన్లు అన్ని పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్ , విజయగిరి శ్రీనివాస్, వల్లూరి వెంకటరత్నం నెల్లూరి నాగేశ్వరరావు, ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సముద్రాల గాయత్రి

**కొత్తగూడెం, జూన్ 21 (తెలంగాణ వాణి):**

భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళా మోర్చా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా పార్టీకి చెందిన క్రియాశీల కార్యకర్త సముద్రాల గాయత్రిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియామక పత్రాన్ని గాయత్రికి అందజేశారు. సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తున్న గాయత్రికి జిల్లా మహిళా మోర్చా అధ్యక్ష బాధ్యతలు



అప్పగించడంపై జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సముద్రాల గాయత్రి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు జీవీకే మనోహర్, జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి మనసా, వాచా, కర్మణా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సూచనలు, సలహాలను పాటిస్తూ మహిళా మోర్చాను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, మహిళలను చైతన్యపరుస్తూ ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. జిల్లాలోని మండలాలు, నియోజకవర్గాల్లో మహిళా కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సముద్రాల గాయత్రి వెల్లడించారు.

# పర్యావరణ హితం లక్ష్యంగా సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం

**చుంచుపల్లి, జూన్ 21 (తెలంగాణ వాణి):**

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్‌జీఎఫ్) భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చుంచుపల్లి మండలంలోని ఎల్ఐసీ కార్యాలయం వెనుక ఉన్న ఎస్‌జీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్కే జరీనాబీ నివాసంలో ఆమె సారథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వివిధ రకాల విత్తనాలతో సీడ్ బాల్స్‌ను తయారు చేసి, రానున్న వర్షాకాలంలో కొండలు, గుట్టలు, అటవీ ప్రాంతాల్లో మొక్కల సంఖ్య తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని వెదజల్లాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సీడ్ బాల్స్ ద్వారా విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా, అనంతరం వృక్షాలుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐఎస్‌జీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, జిల్లా కోఆర్డినేటర్ జ్యోతి రాణి, జిల్లా కోశాధికారి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ కళ్యాణి, ఉమెన్స్ గిల్డ్ జిల్లా కోశాధికారి సోనా, జిల్లా బాధ్యులు నసీం పాషా, శనగ రాంచందర్ రావు, ఖాదర్ మొహినుద్దీన్, చుంచు అంజమ్మ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ హితం కోసం చేపట్టిన ఈ బృహత్తర



కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# సింగరేణి బొగ్గు రవాణాకు అత్యంత ప్రాధాన్యత

- ప్రతి టన్నుపై పకడ్బందీ డిజిటల్ పర్యవేక్షణ

**చోరీ ఆరోపణలు వాస్తవ విరుద్ధం**

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 21 (తెలంగాణ వాణి)**

సింగరేణి నుంచి బొగ్గు మాయమైందంటూ వస్తున్న ఆరోపణలు వాస్తవ విరుద్ధమని, ప్రతి టన్ను బొగ్గు రవాణాపై బహుళ స్థాయి డిజిటల్, భద్రతా నిఘా ఉందని సంస్థ స్పష్టం చేసింది. సింగరేణిలో ఉత్పత్తయ్యే బొగ్గులో 85శాతం రైలు, 15శాతం రోడ్డు మార్గంలో వినియోగదారులకు చేరుతుంది. బొగ్గు ఉత్పత్తి నుంచి డెలివరీ వరకు ప్రతి దశలోనూ డిజిటల్ పర్యవేక్షణ, భద్రతా తనిఖీలు, ఆన్‌లైన్ రికార్డింగ్ అమల్లో ఉన్నాయి.





**రోడ్డు రవాణాపై పటిష్ఠ వ్యవస్థ**

హైదరాబాద్ మార్కెటింగ్ విభాగం ద్వారా సాప్ ఆధారిత వ్యవస్థలో బొగ్గు కేటాయింపులుజరుగుతాయిఏ వినియోగ దారుడు ఏ గని నుంచి, ఎంత పరిమాణంలో, ఎప్పుడు స్వీకరించాలో ముందుగానే డిజిటల్‌గా నిర్ణయిస్తారు. వాహనం గని లేదా సిహెచ్ పి కు చేరగానే ఖాళీ బరువును ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిపై నమోదు చేస్తారు. వాహన నంబర్, వినియోగదారు వివరాలు సాప్ లో నమోదవుతాయి.

నిర్దేశిత పరిమాణంలో లోడింగ్ తర్వాత ఆర్ఎఫ్ఐడి ఆధారిత బూమ్ బ్యారియర్లు ఉన్న వేబ్రిడ్జిల వద్ద మళ్లీ తూకం వేస్తారు. కేటాయించిన పరిమాణం సరిపోలితేనే కంప్యూటర్ జనరేటెడ్ వే-బిల్ ఇచ్చి వాహనాన్ని విడుదల చేస్తారు. వాహనం బయల్దేరిన సమాచారం వెంటనే వినియోగదారుడు, మార్కెటింగ్ విభాగం, సంబంధిత అధికారులకు ఆన్‌లైన్‌లో చేరుతుంది.

**జిపిఎస్, జియోఫెన్సింగ్ నిఘా**

బొగ్గు రవాణా చేసే అన్ని వాహనాలకు జిపిఎస్, జిపిఆర్ఎస్ ట్రాకింగ్ తప్పనిసరి. వాహనం ఎక్కడ ఉంది, ఏ మార్గంలో వెళ్తోంది, ఎక్కడ ఆగింది, గమ్యస్థానానికి చేరిందా అనే వివ రాలు రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తారు. జియోఫెన్సింగ్ ద్వారా వాహనం నిర్దేశిత మార్గం దాటితే గని మేనేజర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్‌కు వెంటనే హెచ్చరికలు వెళ్తాయి.

**ఆర్ఎఫ్ఐడి, సీసీటీవీ, కోల్ నెట్ అనుసంధానం**

గనులు, వెయిబ్రిడ్జిలు, సిహెచ్ పి లు, ఎంట్రీ-ఎగ్జిట్ గేట్లు, రైల్వే సైడింగ్‌లు, స్టాక్ యార్డుల వద్ద ఆర్ఎఫ్ఐడి బూమ్ బ్యారియర్లు, వందలాది సీసీటీవీ కెమెరాలు 24 గంటలూ పనిచేస్తున్నాయి. అన్ని వేబ్రిడ్జిలు కోల్ నెట్ డిజిటల్ వ్యవస్థకు అనుసంధానం చేయడం జరిగింది. ప్రతి లారీ, వ్యాగన్ బరువు ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. లోడింగ్, అన్‌లోడింగ్ బరువుల్లో తేడా వస్తే రవాణా కాంట్రాక్టర్ నుంచి నష్టపరిహారం వసూలు చేస్తారు.

**రైలు మార్గం రవాణా**

ఫ్యూయల్ సప్లై అగ్రిమెంట్ల ( ఎఫ్ ఎస్ ఏ) ప్రకారం విద్యుత్ కేంద్రాలు, భారీ వినియోగదారులు బొగ్గు తీసుకుంటారు. రైల్వే రేక్‌లలో ప్రతి వ్యాగన్‌లో నిర్దిష్ట పరిమాణంలో లోడింగ్ సాప్ ఆధారంగా జరుగుతుంది. లోడింగ్ పూర్తయ్యాక వినియోగ దారునికి డిజిటల్ సమాచారం వెళ్తుంది.

**భౌతిక తనిఖీలు, గస్తీ**

అన్ని ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాల వద్ద చెక్‌పోస్టులు, వాహనాల భౌతిక తనిఖీలు, హోలోగ్రామ్ చలానాలు తప్పనిసరి చేయడం జరిగింది. సింగరేణి సెక్యూరిటీ రోజూ గస్తీ, ఫ్లయింగ్ స్క్వాడ్‌లతో ఆకస్మిక తనిఖీలు, చెక్‌పోస్టులు, స్టాక్ యార్డులు, రవాణా మార్గాలపై సర్ప్రైజ్ రైడ్‌లు నిర్వహిస్తున్నారు.

**"ప్రతి టన్ను డిజిటల్ పర్యవేక్షణలో"**

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుని వరకు ప్రతి టన్ను ఆల్ ఎఫ్ ఐ డి, జిపిఎస్, సీసీటీవీ, కోల్ నెట్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిలు, సింగరేణి సెక్యూరిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణ వంటి బహుళస్థాయి వ్యవస్థల మధ్య నిర్వహించబడుతోంది. అందువల్ల బొగ్గు మాయమవడం లేదా చోరీ జరగడం అసత్య ఆరోపణలు" అని సంస్థ తెలిపింది.

**మూల సూత్రం**

"ప్రతి టన్ను బొగ్గు -- డిజిటల్ పర్యవేక్షణలో, ప్రతి రవాణా, భద్రతా నిఘాలో. పారదర్శకత, బాధ్యత, సాంకేతికత,ఇవే సింగరేణి బొగ్గు నిర్వహణకు మూల సూత్రాలు"గా నిర్దేశించడం జరిగింది. దీనివల్ల అన్ని వ్యవస్థల్లో పారదర్శకత నెలకొంటోందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు పూర్తి వివరాలను వెల్లడించారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులు

**కొత్తగూడెం, జూన్ 21 (తెలంగాణ వాణి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మేధోబలాన్ని, ఉద్యమానికి సిద్ధాంతబలాన్ని అందించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంకుబాపన అనుదీప్ మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి కేవలం నాయకుడు మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాంతం నిరంతర పోరాటం చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు. 1953లో జరిగిన "ఇడ్లీ సాంబార్ గో బ్యాక్" ఉద్యమం నుంచి తన చివరి శ్వాస వరకు తెలంగాణ ప్రజల హక్కులు, ప్రాంతీయ అసమానతల




నిర్మూలన కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప మేధావి జయశంకర్ అని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని గణాంకాలు, చారిత్రక ఆధారాలు, సామాజిక వాస్తవాలతో దేశానికి వివరించి ఉద్యమానికి బలమైన సిద్ధాంత పునాది వేసిన మహనీయుడు ఆయనేనని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ, జయశంకర్ ఎప్పుడూ తన సిద్ధాంతాల నుంచి వెనక్కి తగ్గలేదని, వ్యక్తిగత పదవులు, ప్రయోజనాల కంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయన చూపిన మార్గం, నిబద్ధత, ఆలోచనలు నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ, జయశంకర్ కలలుగన్న తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనుదీప్ పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆచార్య జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, ఆయన సేవలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రుక్మంతర్ బండారి, రంగరాజు రాజేష్, బత్తుల శ్రీనివాస్, మైనార్టీ నాయకులు షమ్మీ, న్యాయవాదులు ముజీబుల్లా, సామంత్, ధారావత్ రాధాకృష్ణ, కాసోజు రామాచారి, అహ్మద్, పృథ్వి, సయ్యద్ హుస్సేన్, శ్రీనివాస్, సాయి, షోయబ్, బాలి ప్రవీణ్, ఇమ్రాన్, అజీమ్, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల సేవే నిజమైన ధర్మం : షేఖ్ అబ్దుల్ బాసిత్

**కొత్తగూడెం, జూన్ 21 (తెలంగాణ వాణి):**

తల్లిదండ్రులు మనకు జన్మనిచ్చి, జీవితాన్ని తీర్చిదిద్దే త్యాగమూర్తులని, వారి పట్ల ఎల్లప్పుడూ గౌరవం, కృతజ్ఞత, సేవాభావం కలిగి ఉండాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అంతర్జాతీయ నాన్న దినోత్సవం సందర్భంగా ఆదివారం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, తమ సంతానం కోసం జీవితాంతం కష్టపడే తల్లిదండ్రుల పట్ల ప్రతి ఒక్కరూ విధేయతతో మెలగాలని సూచించారు. ముఖ్యంగా వారి వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రతి సంతానం బాధ్యత అని అన్నారు. ఖురాన్‌లో తల్లిదండ్రుల పట్ల గౌరవం, దయతో వ్యవహరించాలని స్పష్టంగా సూచించబడిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారితో అసహనం ప్రదర్శించకుండా, ప్రేమాభిమానాలతో సేవ చేయాలని, వారి కోసం ప్రార్థనలు చేయాలని పవిత్ర గ్రంథం బోధిస్తోందని వివరించారు. తండ్రి సంతోషంలోనే సృష్టికర్త సంతోషం ఉందని, తల్లిదండ్రుల సేవ ద్వారానే దైవానుగ్రహం



పొందవచ్చని ప్రవక్త మహమ్మద్ బోధించారని తెలిపారు. మన ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, అభివృద్ధి అన్నీ పెద్దల ఆశీర్వాదాల ద్వారానే లభిస్తాయని అన్నారు. తండ్రి మాట కోసం రాజ్యాన్ని త్యాగం చేసి వనవాసానికి వెళ్లిన శ్రీరాముడు, అంధులైన తల్లిదండ్రులను భుజాలపై మోసుకుంటూ తీర్థయాత్ర చేయించిన శ్రవణకుమారుడు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కేవలం ఒక రోజు నాన్న దినోత్సవాన్ని జరుపుకోవడం కాకుండా, ప్రతిరోజూ తల్లిదండ్రులను గౌరవించి, సంతోషంగా ఉంచాలని విద్యార్థులకు సూచించారు.



తల్లిదండ్రుల ఆశీస్సులతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు మరణించిన తర్వాత కూడా వారి బంధుమిత్రులతో సత్సంబంధాలు కొనసాగించాలని, వారి పేరుతో పేదలకు, అనాథలకు సేవ చేయడం ద్వారా వారి ఆత్మకు శాంతి కలిగించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు శీరీషా, సల్మా, సరస్వతి, ప్రసన్న, విజయలక్ష్మి, లతీఫా, ఖాజా, నుసరత్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ యువ పార్లమెంట్‌లో జాతీయ ప్రథమ స్థానం సాధించిన అఖిలకు ఘన సన్మానం

**వైరా, జూన్ 21 (తెలంగాణ వాణి):**

వికసిత్ భారత్ యువ పార్లమెంట్--2026లో జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి స్వగ్రామానికి చేరుకున్న కనకపూడి అఖిలకు నారపనేనిపల్లి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అఖిలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సాధారణ కుటుంబానికి చెందిన అఖిల తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. వికసిత్ భారత్ యువ పార్లమెంట్ వేదికగా తన ప్రసంగంతో దేశ యువతలో స్ఫూర్తిని నింపడంతో పాటు, వైరా మండలంలోని నారపనేనిపల్లి గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిందని కొనియాడారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ యువ పార్లమెంట్--2026లో అఖిల ప్రథమ





స్థానం సాధించడం విశేషమని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా చేతుల మీదుగా బహుమతి అందుకోవడం గ్రామ ప్రజలకు ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా అఖిల మాట్లాడుతూ, తాను నిరుపేద కుటుంబంలో జన్మించి ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు డాన్ బోస్కో పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. ఒకప్పుడు ఇంగ్లిష్ మాట్లాడటం కూడా రాకపోయినా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రమంగా అభివృద్ధి సాధించానని చెప్పారు. వికసిత్ భారత్ యువ పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం రావడం, జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అఖిల పేర్కొన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, తల్లిదండ్రులకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి, సమాజానికి సేవ చేస్తానని, నారపనేనిపల్లి గ్రామానికి మరింత మంచి పేరు తీసుకొస్తానని అఖిల సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ విజయరాజు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, గ్రామస్తులు పాల్గొని అఖిలకు అభినందనలు తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరం

**డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**





**పాల్వంచ, జూన్ 21 (తెలంగాణ వాణి)**

ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 12వ అంతర్జాతీయ యోగాడే సందర్భంగా ఆదివారం పాల్వంచ మండలం పరిధి సోములగూడెం అటవీ ప్రాంతంలోని నందనవనంలో వాకర్స్ ఆధ్వర్యంలో వ్యాయామం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 5 కె ఎం నడక చేశారు. నందనవనంలోని వ్యాయమ సామగ్రితో వ్యాయామం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మానవాళికి ఆరోగ్యకరమైన జీవనం, మానసిక ప్రశాంతత వ్యాయామం వలననే చేకూరుతుందన్నారు. మానవాళి జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని అధికమించేందుకు యోగ తోపాటు వ్యాయామం, నడక ఎంతో అవసరమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి శిరంశెట్టి కాంతారావు, గోవిందు, మండల సత్యనారాయణ, గంధం నరసింహారావు, రవి, రాంబాబు, సంపత్, హుత్తసేన్ గౌడ్, సునీల్, శ్రీనివాస చారీ, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం





**ఖమ్మం, జూన్ 21 (తెలంగాణ వాణి)**

12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుక్ ఇమ్రాన్ సహకారంతో తనికెళ్ల మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రజిని, మేరా యువ భారత్ జిల్లా యువజన అధికారి ఎం. వెంకట్ రాంబాబు, కే. భానుచందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. 2014లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో యోగా దినోత్సవం నిర్వహించాలని ప్రతిపాదించగా, 175 దేశాలు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. యోగా మానవాళికి భారతదేశం అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. యోగా సాధన వల్ల జీర్ణవ్యవస్థ, రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడటంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా అనేక రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆయుష్ శాఖ యోగా మాస్టర్ పి. సంధ్య విద్యార్థులకు తాడాసనం, వజ్రాసనం, భుజంగాసనం తదితర యోగాసనాలను ప్రదర్శించి సాధన చేయించారు. యోగా ద్వారా ఒత్తిడి, ఆందోళనలు తగ్గి మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. అనంతరం పీఈటీ రమ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగా లోగో ప్రదర్శన నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బందికి మేరా యువ భారత్ ప్రతినిధులు, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుక్ ఇమ్రాన్ ధన్యవాదాలు తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన ఏజెండా.. ఎమ్మెల్యే మర్రి

అల్వాల్: ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన ప్రధానఆ లక్ష్యంగా ముందుకు పోతున్నామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం సుభాష్ నగర్ లో రూ. 6. 42 లక్షలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల పనులను మాజీ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రానున్న రోజులను అభివృద్ధి అంటేనే మల్కాజిగిరి నియోజకవర్గం అనే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దిగుమతుల ఉధృతి




## 19 శాతం పెరుగుదల

### 34.68 బిలియన్ డాలర్లకు వాణిజ్య లోటు ఎగుమతులు అంతంతే..

ముంబయి : భారత ఉత్పత్తులు విదేశీ మార్కెట్లలో వెలవెలపోతోన్నాయి. ఈ ఏడాది లో సరుకుల ఎగుమతులు అంతంత మాత్రంగానే నమోదు కాగా.. దిగుమతులు అమాంతం పెరిగాయి. దీంతో వాణిజ్యలోటు ఏకంగా 34.08 బిలియన్ డాలర్లు ఎగిసింది. ఇది భారత కరెన్సీలో దాదాపు రూ.3 లక్షల కోట్లకు సమానం. ఎగుమతుల కంటే ఈ మొత్తం విలువ చేసే దిగుమతులను అదనంగా నమోదు కావడం తీవ్ర ఆందోళకరం. రాయిటర్స్ లాంటి అంతర్జాతీయ ఎజెన్సీలు 26 బిలియన్లు కంటే తక్కువ లోటు ఉండొచ్చని అంచనా వేయగా.. వాస్తవ గణాంకాలు ప్రమాద ఘంటికలను మోగిస్తోన్నాయని నిపుణులు భావిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు వాణిజ్య పరంగా నెల గట్టి ఎదురుదెబ్బనే అని పేర్కొంటున్నారు. సోమవారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ప్రధానంగా బంగారం, వెండి దిగుమతులు అదుపులేకుండా పెరగడమే ఈ భారీ లోటుకు కారణమైంది. మరోవైపు ఎగుమతుల్లో పురోగతి లేకపోవడం లోటును అమాంతం పెంచింది. బంగారం, వెండి రవాణా భారీగా పెరగడంతో దిగుమతుల విలువ 63.55 బిలియన్ల డాలర్ల నుండి ఏకంగా 19 శాతం ఎగిసి 71.24 బిలియన్లకు పెరిగింది. ఈ పరిణామం దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఎగుమతులు మాత్రం 0.6 శాతం పెరిగి 36.56 డాలర్లకు పరిమితమయ్యాయి. ఎగుమతులు తగ్గి దిగుమతులు పెరగడంతో వాణిజ్య లోటు ఏర్పడుతుంది. వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- కాలంలో భారతదేశ ఎగుమతులు 2.22 శాతం పెరిగి 366.63 బిలియన్లకు చేరుకున్నాయని తెలిపారు. పూర్తి ఆర్థిక సంవత్సరంలో వస్తువులు, సేవల ఎగుమతులు 860 బిలియన్లను దాటవచ్చు అని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, ప్రస్తుత లోటు పెరుగుదల ఆందోళనకరంగానే ఉంది.

అమెరికా గతంలో విధించిన 50 శాతం భారీ సుంకాల ప్రభావం వాణిజ్య గణాంకాలపై స్పష్టంగా కనిపిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం ఈ సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించినా.. దానికి ప్రతిగా రష్యాచమురు కొనుగోళ్లను భారత్ తగ్గించుకోవాల్సి రావడం, అమెరికా వస్తువుల దిగుమతులను రెట్టింపు చేయాల్సి రావడం వంటి షరతులు భారతవాణిజ్య వ్యూహానికి సవాలుగా మారనున్నాయి. మార్చిలో జరగనున్న భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తర్వాతే ఈ సుంకాల తగ్గింపు పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది, అప్పటివర కు ఎగుమతిదారులు ఒత్తిడిని ఎదుర్కోక తప్పని పరిస్థితి నెలకొంది.

# డ్రైవింగ్ లైసెన్స్ పై స్పెషల్ డ్రైవ్




హైదరాబాద్: హైదరాబాద్ వాహనదారులకు అలర్ట్. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మరో కీలకనిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. మార్చినుండి నిరంతరాయంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటామని సిటీ పోలీసులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం లైసెన్స్ లేని డ్రైవర్ల వల్లే జరుగుతున్నాయని తాజాగా నగర ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో.. వాహనదారులు తప్పనిసరిగా ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ వెంట ఉంచుకోవాలని సూచిస్తున్నారు. లైసెన్స్ లేని వారు వెంటనే సంబంధిత ఆర్టీఏ ఆఫీసు నుంచి దానిని పొందాలని కోరుతున్నారు. కేవలం వాహనం రోడ్లపై నడిపేవారే కాకుండా.. లైసెన్స్ లేని వ్యక్తులకు తమ వాహనాలను ఇచ్చే యజమానులపై కూడా ఇక నుంచి చట్టపరమైన చర్యలుతీసుకోనున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిబంధనల ప్రకారం.. వాహనం నడిపే అర్హత లేని వారికి వాహనాలు ఇవ్వడం నేరమని చెబుతున్నారు.

దీనివల్ల భారీ జరిమానాలతో పాటుగా ఇతర చట్టపరమైన ఇబ్బందులు సైతం ఎదుర్కోవాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ ప్రమాదానికి గురైతే.. సదరు వాహనానికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ వర్తించదని అంటున్నారు. దీనివల్ల బాధితులకు లేదావాహన యజమానులకు తీవ్రమైన ఆర్థిక భారంతో పాటు చట్టపరమైన చిక్కులు ఎదురవుతాయని చెబుతున్నారు. ప్రజా భద్రత, రహదారి నియమాలపట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అంటున్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులకు సహకరించాలని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరుతున్నారు. ఇక ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి కొందరు వాహనాలు నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పెండింగ్ చలాన్ల నుంచి తప్పించుకోవడానికి నంబరు ప్లేటును ట్యాంపర్ చేస్తున్నట్లు తెలిపారు. అటువంటి వాహనదారులపై నగర ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. వాహ నంబర్ ప్లేట్ల అంకెలు మార్చడం, నంబరు ప్లేటుపై మాస్కులు తగిలించడం, అంకెలు స్పష్టంగా కనిపించకుండా రంగు పూయడం వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవంటున్నారు. భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు సైతం ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# దేవుళ్ల దగ్గర 550 కిలోల బంగారం!

హైదరాబాద్: బంగారం ధర పరుగులు పెడుతోంది. సామాన్యులకు అందనంత దూరం వెళ్లిపోయింది. గత ఏడాది క్రితం వరకు తులం రూ. లక్షకు దిగువగా ఉన్న బంగారం ప్రస్తుతం లక్షన్నరకు పైగానే ఉంది. ఈ విషయం అటుంచితే కొందరు భక్తులు తమ ఇష్టదైవాలకు బంగారం సమర్పిస్తుంటారు. బంగారం కొనుగోలు చేసి ఉంగరాలు, కిరీటాలు, కంఠాభరణాలు, ఇతర ఆభరణాలు వంటివి చేయించి దేవుళ్లకు సమర్పిస్తుంటారు. మరికొందరు బంగారు బిస్కెట్లు, నాణేలు, బంగారం ముక్కలను హుండీలో వేస్తుంటారు ఇంకొందరు తమ కుటుంబ వారసత్వంగా వచ్చిన ఆభరణాలనే నేరుగా దేవుడికి అర్పిస్తున్నారు. ఇలా బంగారంతో పాటు వెండి వస్తువులను కూడా దేవుళ్లకు కానుకగా ఇస్తుంటారు. అయితే తెలంగాణలోని ప్రధాన దేవాలయాల వద్ద ఉన్న బంగారం నిల్వలు ఎంతో తెలుసా..? ప్రధాన ఆలయాలైన యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహ్మ స్వామి, భద్రాద్రి రామయ్య వద్ద ఎంత బంగారం ఉండి ఉంటుందో ఆలోచించారా..? ఆ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాల్లో కలిపి మె?త్తం 550 కిలోల బంగారం, 29,582 కిలోల వెండి ఉన్నట్లు తాజాగా దేవాదాయశాఖ గుర్తించింది. ప్రస్తుతం బంగారం కిలో ధర దాదాపుగా రూ.1.50 కోట్లు ఉంది. ఈ లెక్కన 550 కిలోల బంగారం విలువ రూ.800 కోట్లపైగానే ఉంటుందని దేవాదాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇక 29,582 కిలోల వెండి విలువ కూడా సుమారు రూ.843 కోట్లుగా ఉందని అంటున్నారు. ఈ రెండూ కలిపితే రాష్ట్రంలోని దేవాలయాల మొత్తం బంగారం, వెండి సంపద విలువ దాదాపు రూ.1,650 కోట్లకు చేరుతుందని



చెబుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొత్తం 112 కిలోల బంగారం ఉంది. అందులో 65 కిలోలు విమాన గోపురానికి ఉపయోగించగా.. ఇంకా 37 కిలోల బంగారం నిల్వలున్నాయి. మరో 9.768 కిలోలు గోల్డ్ బాండ్ల రూపంలో బ్యాంకుల్లో ఉన్నాయి. 1,742 కిలోల వెండి ఆలయంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో 67.14 కిలోల బంగారం, 1,025.44 కిలోల వెండి ఉన్నాయి. ఇందులో 9 కిలోల బంగారాన్ని గోల్డ్ బాండ్ రూపంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. బాసర సరస్వతి క్షేత్రంలో అమ్మ వారికి 15 కేజీల బంగారం, 821 కేజీల వెండి ఉన్నాయి. ఇందులో 12.34 కేజీల బంగారాన్ని వివిధ బ్యాంకులో గోల్డ్ డిపాజిట్‌గా ఉంచినట్లు దేవాదాయశాఖ అధికారులు తెలిపారు

# అంతా జెనీమయం!




హైదరాబాద్: మీరు ఏది కోరుకుంటే దాన్ని నెరవేర్చే 'అల్లావుద్దీన్ అద్భుత దీపం' గురించి వినే ఉంటారు కదా? ఇప్పుడు టెక్ ప్రపంచంలో అలాంటి ఓ మ్యాజిక్‌నే నిజం చేయబోతున్నది గూగుల్. అవును.. సుందర్ పిచాయ్ఇటీవల ప్రకటించిన'ప్రాజెక్ట్ జెనీ' ఇప్పుడు ఇంటర్నెట్ లోకంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. 'ఇది ఈ లోకానికి చెందని టెక్నాలజీ' అని గూగుల్ సీఈవో వర్ణించారంటే.. మనం ఊహించే ఏఐ కంటే ఇది ఎన్నిరెట్లు పవర్‌ఫుల్‌గాఉండబోతున్నదో అర్థం చేసుకో వచ్చు. అసిస్టెంట్ నుంచి అడ్వైజర్ వరకు.. మీ ప్రతి అవసరాన్ని ముందే పసిగట్టేస్తుందట ఈ సరికొత్త 'డిజిటల్ జెనీ'. ఇప్పటివరకూ చూసిన చాట్‌బాట్లు మనం అడిగిన దానికి మాత్రమే సమాధానం ఇస్తాయి. కానీ 'ప్రాజెక్ట్ జెనీ' అలా కాదు. ఇది మీ అవసరాలను, మీ ఆలోచనలను ముందే పసిగట్టే.. ఓ 'ప్రోయాక్టివ్ ఏఐ'.

మల్టీ-మోడల్ పవర్: ఇది కేవలం టెక్స్ట్ మాత్రమే కాదు.. మీరు చూస్తున్నది, వింటున్నది.. అంతేకాదు.. మీ చుట్టూ ఉండే పరిసరాలను కూడా అర్థం చేసుకుంటుంది. మీరు ఏదైనా పనిలో ఇబ్బంది పడుతుంటే.. మీరు అడగకముందే 'నేను సహాయం చేయనా?' అని అడుగుతుంది. అందుకే దీన్ని గూగుల్ తన అత్యంత శక్తిమంతమైన ఏఐ మోడల్‌గా పేర్కొంటున్నది. సుందర్ పిచాయ్ దీన్ని అంతలా పొగడటానికీ ఓకారణం ఉంది. ఇది కేవలం సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదు. మన దైనందిన జీవితంలో ఓ భాగం కాబోతున్నది. మనిషికి, యంత్రానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించే ఓ అద్భుత వంతెన ఇది. మనిషి టెక్నాలజీని వాడే విధానాన్నే పూర్తిగా మార్చేయబోతున్నది. మీ ఫోన్, ల్యాప్‌టాప్, చివరికి మీ ఇంటి స్మార్ట్ డివైజ్‌లతో అనుసంధానమై.. ఓ అదృశ్య నేస్తంలా మీకు తోడుగా ఉంటుంది. మీరు బిజీగా ఉన్నప్పుడు మీ మెయిల్స్ షెడ్యూల్ చేయడం మొదలుకొని, మీ మూడ్‌ను బట్టి మ్యూజిక్ ప్లే చేయడం వరకూ అన్నీ ఈ 'జెనీ'నే చూసుకుంటుంది.

ఏఐ రేసులో గూగుల్ మార్క్!: ఏఐలో మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ వంటి దిగ్గజాలు పోటీ పడుతున్న తరుణంలో.. 'ప్రాజెక్ట్ జెనీ'తో గూగుల్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని చూస్తున్నది. ఇందులో వాడిన అల్గారిథమ్స్ మునుపెన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా దేటాను ప్రాసెస్ చేస్తాయి. కేవలం ఇన్ఫర్మేషన్ ఇవ్వడమే కాదు.. క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలనూ సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ మన చేతుల్లోకి వస్తే.. 'స్మార్ట్ లైఫ్'అనే పదానికి కొత్త నిర్వచనం లభిస్తుందనడంలో సందేహం లేదు. టెక్నాలజీ మన ఊహల కంటే వేగంగా దూసుకెళ్తున్నది. అల్లావుద్దీన్ దీపంలోని జెనీ.. కేవలం మూడు కోరికలే తీరుస్తుంది.

# జీడీపీలో వైజాగ్ ఫస్ట్

విశాఖపట్టణం, : ఏపీ ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం లెక్కలు విడుదల చేసింది. విశాఖపట్నం టాప్ ప్లేస్‌లో నిలిచింది. సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం ప్రతి ఐదేళ్లకూ రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలని చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారు. ప్రజల జీవన ప్రమాణాలకు తలసరి ఆదాయం ప్రతీక అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయంలో విశాఖపట్నం అదరగొట్టింది.. మొదటి స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా స్థూల ఉత్పత్తిలో రెండో స్థానంలో నిలిచింది. అయితే తలసరి ఆదాయంలో మాత్రం మూడో ప్లేస్‌లో నిలిచింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు అమరావతిలో సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో స మావేశం నిర్వహించారు. జాతీయ ఆర్థిక సర్వే, జీఎస్డీపీ, జీడీపీలపై అధికారులతో చర్చించారు. ఈమేరకు ప్రభుత్వం జిల్లాల వారీగా స్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణాంకాలను (2025-26 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించిన ముందస్తు అంచనాలు) విడుదల చేసింది. జిల్లాల వారీగా జీడీపీ ముందస్తు అంచనాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం- రూ.1,60,771 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా- రూ.1,05,173 కోట్లు, కృష్ణా జిల్లా-రూ.98,801 కోట్లు, తిరుపతి జిల్లా-రూ.98,526 కోట్లు, ఏలూరు జిల్లా-రూ.88,543 కోట్లు,నెల్లూరు జిల్లా-రూ.85,444 కోట్లు, గుంటూరు జిల్లా- రూ.83,618 కోట్లు, కడప జిల్లా- రూ.79,617 కోట్లు, అనంతపురం జిల్లా- రూ.76,849 కోట్లు, కాకినాడ జిల్లా-75,342 కోట్లు, పశ్చిమ గోదావరి జిల్లా-రూ.73,970 కోట్లు, తూర్పుగోదావరి జిల్లా-రూ.70,512 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా-రూ.63,190 కోట్లు, అనకాపల్లి జిల్లా-రూ.60,146 కోట్లు, కర్నూలు జిల్లా-రూ.54,452 కోట్లు, పల్నాడు జిల్లా-రూ.49,596 కోట్లు, చిత్తూరు జిల్లా రూ.49,303 కోట్లు, నంద్యాల జిల్లా-రూ.48,531 కోట్లు

# మంచిర్యాల జిల్లాలో కొర్రమీను క్లస్టర్

అదిలాబాద్: తెలంగాణలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మంచిర్యాల జిల్లాలో ఈ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. దాంతో పాటుగా హైదరాబాద్ నగరంలో అతిపెద్ద హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇవి అందుబాటులోకి వస్తే తక్కువ ధరకే చేపలు దొరకనున్నాయి.తెలంగాణకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దాంతో పాటుగా నాలుగు పట్టణాల్లో ఫుడ్ స్ట్రీట్ల ఏర్పాటుకు సాయం చేస్తామంది. ఈ మేరకు లోక్‌సభలో కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన ఆయన ప్రధాన మంత్రి మత్స్య యోజన కింద తెలంగాణలో రూ.196.80 కోట్ల విలువైన ప్రతి పాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. రాజధాని హైదరాబాద్ నగరంలో అత్యాధునిక హోల్‌సేల్ చేపల మార్కెట్, మంచిర్యాల జిల్లాలో కొర్రమీను ఉత్పత్తి, ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారుఇక రాష్ట్రంలోని మరో నాలుగు పట్టణాల్లో హెల్తీ అండ్ హైజీనిక్ ఫుడ్ స్ట్రీట్స్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి ప్రతాప రావు జాదవ్ ప్రకటించారు. బీఆర్ఎస్ ఎంపీ సురేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ శివారు నార్సింగి, వరంగల్, నల్లగొండ, సిద్ది పేటలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్‌కు రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పత్తి రైతుల కోసం సీసీఐ కొనుగోలు కేంద్రాల సంఖ్యను కూడా పెంచినట్లు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా వెల్లడించారు. ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వార్షిక ఆదాయ పరిమితిని పెంచే ప్రతిపాదన ఏదీ తమ వద్ద లేదని కేంద్ర మంత్రి బీఎల్ వర్మ వెల్లడించారు. కాగా, హైదరాబాద్ నగరంలో అతిపెద్ద చేపల మార్కెట్, మంచిర్యాలలో కొర్రమీను క్లస్టర్ ఏర్పాటు చేయటం ద్వారా తక్కువ ధరకే చేపల లభించే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం తెలంగాణలోని చెరువులతో పాటు ఏపీ సముద్రతీరం నుంచి ఎక్కువగా చేపలు వస్తుంటాయి. అయితే సుదూర ప్రాంతాల నుంచి చేపలు దిగుమతి చేసుకుంటుండటం వల్ల చేపల ధరలు ఎక్కువగా ఉంటున్నారు.

# ఏపీ పరిస్థితి ఇంత దారుణమా..?

గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అయితే ఇంతలో కేంద్రం పార్లమెంట్‌లో పెట్టిన ఓ నివేదిక ఇక్కడ రాజకీయ చిచ్చు రేపింది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతు అప్పుల ఊబిలో ఉన్నాడని చెప్పిన రిపోర్టు సంచలనంగా మారుతోంది. అయితే దీన్ని అధికార ప్రతిపక్షాలు ఇరువురు కూడా బురద చల్లేలా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దేశానికి వెన్నెముక రైతు అని గర్వంగా చెప్పుకునే రైతు అప్పుల భారతంతో కుంగిపోతున్నాడని పార్లమెంట్‌లో కేంద్రం కీలక నివేదిక బయటపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతు కుటుంబాలు దేశంలోనే అత్యధిక అప్పుల భారంతో ఉన్నాయనేది చేదు నిజం. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా గణాంకాలు చూస్తుంటే ఏపీలో రైతు దీనస్థితి ఏంటో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఫిబ్రవరి 10న లోక్‌సభలో ఏపీ రైతు అప్పులపైఒక కీలక చర్చ జరిగింది. దీనిపై కేంద్ర వ్యవసా య శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఈ ప్రకటన ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఎంతటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారో దేశానికి స్పష్టమైంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న రైతులతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ రైతుల అప్పులే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. మంత్రి శివరాజ్ సింగ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం జులై 2018-జూన్ 2019 మధ్య కాలానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని ఒక సగటు రైతు కుటుంబం అప్పు 2,35, 554 రూపాయలుగా ఉంది. ఇది కేవలం ఒక అంచనా మాత్రమే కాదు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన వాస్తవం. అంటే మన రాష్ట్రంలో ఒక సాధారణ రైతు కుటుంబం సుమారు రెండు లక్షల ముప్పై ఐదు వేల రూపాయల అప్పుతో కాలం వెళ్లదీస్తోంది. పక్కనే ఉన్న తెలుగు రాష్ట్రం తెలంగాణతో పోల్చి చూసినా ఏపీ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. తెలంగాణలో ఒక రైతు కుటుంబం సగటు అప్పు 1,52, 113రూపాయలుగా ఉంది. అంటే ఏపీ కంటే ఇది చాలా తక్కువ. భారత్‌లో మొత్తం మీద ఒక రైతు కుటుంబం సగటు అప్పు కేవలం 74, 121 రూపాయలు మాత్రమే. జాతీయ సగటు 74వేలు ఉంటే ఏపీలో అది 2.35 లక్షలకు చేరడం ఆందోళనకరంగా ఉంది. దేశ సగటు కంటే ఏపీలో రైతులు దాదాపు మూడు రెట్లు ఎక్కువ అప్పుల్లో ఉన్నారని లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రి ప్రకటన ద్వారా అప్పుల భారం అయితే తెలిసింది కానీ, సామాన్యంగా రైతుకు ఈ తిప్పలు ఎందుకు వస్తాయో అందరికి తెలిసిందే.

పెట్టుబడి పెరగడం, గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రకృతి వైపరిత్యాలు వంటి ఎన్నో కారణాలు రైతును అప్పుల వైపు నెడుతున్నాయి. ఒక్కో రైతు కుటుంబంపై ఇంత భారీ స్థాయిలో అప్పు ఉండటం అనేది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుంది. పార్లమెంట్ సాక్షిగా బయటపడిన ఈ లెక్కలు ఇటు టీడీపీపై వైసీపీ దుమ్మెత్తిపోస్తుంటే, వారి హయాంలోనే ఇలాంటి లెక్కలు వెలుగు చూశాయని అప్పటి ప్రభుత్వం చేతకానితనం వల్లే ఇదంతా జరిగిందని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తానికి ఈ కేంద్ర విడుదల చేసిన లెక్కలను ఇరు వర్గాలు వాడుకుంటున్నారు.

# ఏపీలో ఉపాధి పోరు..!

విజయవాడ: ఒకరిది ఉనికి కోసం పోరాటం. మరొకరిది ఆధిప త్యం కోసం ఆరాటం. పేదల కోసం తాము ఎంతో ఆలోచించి తెచ్చిన పథకం రూపురేఖలు మార్చారని కాంగ్రెస్..అప్పటి కంటే ఇంకా గొప్పగా తీర్చిదిద్దామని బీజేపీ ఎవరి వాదన వారిది. ఈ నేపథ్యంలో ఏపీలో ఇంట్రెస్టింగ్‌గా పొలిటికల్ సీన్ కనిపిస్తోంది. ఆఫ్టర్ ఏ లాంగ్ నవ్యాంధ్ర సెంట్రిక్‌గా..జాతీయ పార్టీలైనా.. కాంగ్రెస్, బీజేపీ ఎత్తుకు పైఎత్తు పాలిటిక్స్‌కు తెరలేపాయి.విభజన తర్వాత ఏపీలో డిపాజిట్లు కూడా దక్కించుకోలేని పరిస్థితిల్లో..వెంటిలేటర్ మీద కొనసాగుతోన్న హస్తం పార్టీ..అదును చూసి కమలం పార్టీని కార్నర్ చేసే స్కెచ్ వేస్తోంది. సరిగ్గా ఇదే టైమ్‌లో ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్‌కు అతిపెద్ద అస్త్రంగా మారింది. ఓవైపు పార్లమెంట్‌లో..దేశవ్యాప్తంగా ఎన్డీయే సర్కార్ తీరుకు నిరసనగా విమర్శల దాడి చేస్తూనే ఉంది హస్తం పార్టీ. సేమ్‌టైమ్ గతంలో ఏపీ వేదికగా పురుడు పోసుకున్న ఉపాధి స్కీమ్‌లో..ఇప్పుడు కేంద్రం తెచ్చిన మార్పులను వ్యతిరేకిస్తూ.. రాయలసీమ సెంట్రిక్‌గా అతిపెద్ద ప్రొటెస్ట్‌కు వ్యూహాలు రచిస్తోంది. దీంతో కాంగ్రెస్ స్కెచ్‌కు చెక్ పెట్టేందుకు..ఏపీలోనే హస్తం పార్టీ దూకుడుకు బ్రేకులు వేసేందుకు కమలం పార్టీ వేస్తున్న ప్లాన్స్..పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ సర్కార్-1 హయాంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. 2006 ఫిబ్రవరి నెలలో ఏపీలోని అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని బండ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అయితే లేటెస్ట్‌గా ఉపాధి హామీ పథకం పేరును జీ రాం జీ స్కీమ్‌గా పేరు మార్చింది కేంద్రఅంతేకాదు ఉపాధి హామీ రూపురేఖలనే మార్చేసింది. మోదీ సర్కార్ నిర్ణయానికి వ్యతిరేకంగా..ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. ఏపీ సెంట్రిక్‌గా ప్రారంభమైన పథకంపై..అదే చోట కేంద్రం తీరుకు నిరసనగా..అతిపెద్ద ప్రొటెస్ట్‌కు ప్లాన్ చేస్తోంది. ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా బండ్లపల్లిలో షర్మిల దీక్ష చేయబోతున్నారు. ఈ



సభకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే అటెండ్ వస్తారని అంటున్నారు. ఏఐసీసీ అగ్రనేతలు కనుక ఈ దీక్షకు వస్తే.. దేశవ్యాప్త చర్చకు దారితీయడం ఖాయం. దీంతో కాంగ్రెస్‌కు ధీటుగా బీజేపీ పెద్ద స్కెచ్చే వేసిందట. ఏపీలో కాంగ్రెస్ విమర్శలను చెక్ పెట్టాలని..జీ రాం జీ స్కీమ్‌లో తెచ్చిన మార్పులతో మేలెంత అన్నది వివరించేందుకు రెడీ అయిందిఈ మధ్యే అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాల పేరుతో ప్రజల్లోకి వెళ్లారు

ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్. ఇప్పుడు ఆయనకు ఇంకో టాస్క్ అప్పగించిందట బీజేపీ అధినాయకత్వం. పేదలను దృష్టిలో పెట్టుకుని పలు నిర్ణయాలను తీసుకున్నట్లు ఎక్స్‌ప్లెయిన్ చేస్తారట.కేంద్రం జాతీయ ఉపాధి హామీ పథకానికి గండి కొడుతోందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి ఇక్కడే స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలనేది కమలనాథుల వ్యూహంటున్నారు. అందుకే పీవీఎన్ మాధవ్‌తో యాత్రకు శ్రీకారం చుడుతున్నారని..ఈ యాత్రకు కేంద్రమంత్రులు, జాతీయ నేతలను కూడా తరలివచ్చి..కాంగ్రెస్ అలిగేషన్స్‌పై కౌంటర్ ఇవ్వడంతో పాటు..కమలం పార్టీకి ఇంకింత మైలేజ్ తెచ్చే ప్లాన్ చేస్తున్నారట. ఇలా ఉపాధి హామీ పథకంపై..ఏపీ సెంట్రిక్‌గా కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారేలా కనిపిస్తోంది.

# 'ఐక్య'నా బిడ్డ లాంటిది..



హీరో మంచు మనోజ్ ఎన్నో మంచి చిత్రాలతో ఆడియెన్స్‌ని అలరించారు. ఎప్పుడూ ప్రయోగాత్మక చిత్రాల్ని చేస్తూ, డిఫరెంట్ కంటెంట్‌తో సినిమాల్ని తీస్తూ కోట్లాది మంది అభిమానుల్ని సంపాదిం చుకున్నారు. 'ఐక్య' పెట్టాలనే ఆలోచన ఎలా వచ్చింది? నేను సూపర్ మ్యాన్‌ని కాదు. అందరికీ అన్ని వేళలా అందుబాటులో ఉండకపోవచ్చు. అందుకే ఈట్రస్ట్‌ను పెట్టాలని అనుకున్నాం. వాయిస్ లెస్‌కి వాయిస్‌గా ఈ ట్రస్ట్‌ఉంటుంది. అలా 'ఐక్య ధైర్య సేనా సమితి' అని పెట్టడానికి చాలా కారణాలున్నాయి. ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం. విభజించుకుంటూ వెళ్తే చివరకు ఏమీ మిగలదు.

నా కొడుకు పేరు ధైరవ్, నా బిడ్డ పేరు దేవ సేన ఇలా అందరి పేర్లు కలిపి 'ఐక్య ధైర్య సేనా సమితి' అని పెట్టాం. ఈట్రస్ట్ కూడామాకు ఓ బిడ్డలాంటిదే. 'ఐక్య' ట్రస్ట్‌ఎలా వర్క్ చేస్తుంది? 'ఐక్య'కి ఎలాంటి రాజకీయఉద్దేశం లేదు. ఎప్పటి నుంచో ఇలాంటి ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని అనుకున్నాం. దానికి సంబంధించిన నియమాల్ని ఇంకా రూపొందించలేదు. మేం ప్రస్తుతం అదేపనిలో ఉన్నాం. కావాల్సిన నిధి కోసం మేం ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తాం.'

# మైసా' కోసం రష్మిక కష్టాలు!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా 'మైసా'పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. 'మైసా' సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అ యిన 'పాళమ్ పూరీ'ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నకొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమా నులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక 'మైసా' సినిమా విషయానికి వస్తే దర్శకుడు రవీంద్ర పుల్లే తెర కెక్కిస్తున్న ఈచిత్రంలో రష్మిక పవర్‌ఫు ల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హైఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈసినిమాకోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్‌కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరిం చినట్లు సినీవర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైనసందర్భంగా యూని ట్ సభ్యులతోకలిసితీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక. "ఇంత కష్టపడి పనిచేసిన నాటీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం" అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.




# తెలుగు హీరోయిన్లకు తమిళ దెబ్బ..!





టాలీవుడ్లో మంచి గుర్తింపు వచ్చిన హీరోయిన్లు కోలీవుడ్లోకి, అక్కడ మంచి క్రేజ్ సంపాదించుకున్న వారు మన తెలుగులోకి రావడం అనేది అనేక సంవత్సరాలుగా జరుగుతోంది. ఇక్కడ, అక్కడ ఏకకాలంలో స్టార్ హీరోయిన్లుగా చక్రం తిప్పిన వారు కూడా అనేకమంది ఉన్నారు. ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమలో మంచి క్రేజ్ కలిగిన హీరోయిన్లుగా కొనసాగు ఓతున్న ఇద్దరు ముద్దుగుమ్మలకు కోలీవుడ్ సినిమాల ద్వారా గట్టి షాక్ తగిలింది. ఇంతకు ఆ ఇద్దరు యంగ్ హీరోయిన్లు ఎవరు అనుకుంటున్నారా? వారు మరెవరో కాదు కృతి శెట్టి, శ్రీలీల. కృతిశెట్టి 'ఉప్పెన'మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే సూపర్ విజయాన్ని, అంతకుమించిన గుర్తింపును సంపాదించుకుంది. ఆ తర్వాత వరుస పెట్టి చాలా సినిమాలలో అవకాశాలను దక్కించుకుంది. కానీ ఈమెకు చాలా కాలం నుండి సరైన విజయాలు లేవు. దాంతో ఈ బ్యూటీ తెలుగుతోపాటు ఇతర భాష సినిమాలపై కూడా ఆసక్తి చూపించడం మొదలు పెట్టింది. అందులో భాగంగా కోలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. తాజాగా కృతి, కార్తీ హీరోగా నటించిన వా వాతియర్ అనే తమిళ సినిమాలో నటించింది.

# మోడలింగ్‌లోనే సవాళ్లు ఎక్కువ : రుక్మిణీ వసంత్



అతి తక్కువ కాలంలో శాండిల్‌వుడ్ నుంచి బాలీవుడ్ స్థాయికి ఎదిగిన కథానాయకి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం కన్నడం, తమిళం, తెలుగు భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్నారీ భామ. నిజం చెప్పాలంటే తమిళంలో రుక్మిణీవసంత్‌కు ఇంకా సరైన హిట్టు పడలేదు. విజయ్‌సేతుపతికి జంటగా ఏస్ అనే చిత్రం ద్వారా ఈ అమ్మడు కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. ఆతర్వాత శివకార్తికేయన్ సరసన మదరాసి చిత్రంలో నటించారు. ఈ రెండు చిత్రాలు ఆశించిన విజయాలను అందుకోలేకపోయాయి. అయినప్పటికీ రుక్మిణీ వసంత్‌కు పలు భాషల్లో అవకాశాలు వస్తూనే ఉన్నాయి. ఇంతకుముందు కన్నడంలో రిషబ్‌శెట్టితో కలిసి నటించిన కాంతార చాప్టర్-1 చిత్రం బాలీవుడ్ వరకు తీసుకెళ్లింది. దీంతో అభిమానులు ఆమెను నేషనల్ క్రష్ గా పిలుచుకుంటున్నారు. ప్రస్తుతంయష్‌తో కలిసి నటించిన కన్నడ చిత్రం టాక్సిక్ త్వరలో ఆల్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.

అదేవిధంగా తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ జంటగా నటించే అవకాశాన్నిదక్కించుకున్నారు. వీటితోపాటు తమిళంలో మరో రెండు కొత్త చిత్రాలు వరించినట్లు తాజా సమాచారం. రుక్మిణీవసంత్ మోడలింగ్ రంగం నుంచి వచ్చారన్నది చాలా మందికి తెలిసుండదు.

కాగా మోడలింగ్, సినిమా రంగం గురించి ఇటీవల ఈమె పేర్కొన్న విషయం ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో సినిమా ల్లో నటీనటులు పంచ్ డైలాగులు చెప్పి, యాక్షన్ సన్నివేశాల్లో నటించి మేనేజ్ చేయవచ్చు, అయితే మోడలింగ్ రంగంలో అలాంటి అవకాశం ఉండదు. ఒక మాట కూడా మాట్లాడకుండా భావాలను, అభినయాన్ని ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇదే మోడలింగ్ సుందరీమణులకు పెద్ద సవాల్. ఇప్పటి వరకు నేను సినిమా రంగంలో నేర్చుకుంటున్న విషయం ఇదే అని రుక్మిణీ వసంత్ పేర్కొన్నారు.

# దేవర 2 షూటింగ్ పై ఫుల్ క్లారిటీ ఇచ్చిన నిర్మాత సుధాకర్




యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ హీరో-హీరోయిన్లుగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర పార్ట్-1 పాన్-ఇండియా స్థాయిలో భారీ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? లేదా? అనే అనుమానాలు ప్రేక్షకులల్లో పెరుగుతున్న వేళ... నిర్మాత మిక్కిలినేని సుధాకర్ స్పష్టమైన అప్‌డేట్ ఇచ్చారు. ఒక ప్రైవేట్ ఈవెంట్‌లో సుధాకర్ మాట్లాడుతూ...దేవర2 షూటింగ్ ఈ ఏడాది మే నెలలో ప్రారంభమవుతుంది. అలాగే ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేస్తాం:: అంటూ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో సంతోషాన్ని నింపాయి. గత కొన్ని నెలలుగా ‹దేవర 2›పై ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో, సీక్వెల్ రద్దు అవుతుందేమో అనే డౌట్స్ నెలకొన్నాయి. కానీఇప్పుడు నిర్మాత చేసిన ప్రకటనతో అనుమానాలు తొలగిపోయాయి. కొరటాల శివ-ఎన్టీఆర్ కాంబినేషన్ ఇప్పటికే ‹జనతా గ్యారేజ్›, ‹దేవర›తో బ్యాక్-టు-బ్యాక్ సూపర్ హిట్స్ ఇచ్చింది. ఇప్పుడు ‹దేవర 2›తో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు జోష్‌లో ఉన్నారు - దేవర 2 కోసం వెయిట్ చేస్తున్నాం, హ్యాట్రిక్ హిట్ ఖచ్చితం అంటూ పోస్టులు పెడుతున్నారు.

# స్పిరిట్ వర్సెస్ వారణాసి...




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ లోని మూవీ లవర్స్ అందరూ మన టాలీవుడ్ వైపు చూసే సంవత్సరం. రెబల్ స్టార్ ప్రభాస్ హీరో గా నటిస్తున్న 'స్పిరిట్', మహేష్ బాబు -రాజమౌళి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'వారణాసి', ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'డ్రాగన్', అల్లు అర్జున్ - అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మహేష్ బాబు 23 , ఇలా ఇంటర్నేషనల్ మార్కెట్ లను షేక్ చేసే సినిమాలన్నీ ఒకే సంవత్సరం లో రాబోతున్నాయి. అయితే మార్కెట్ లో విపరీతమైన క్రేజ్ ని సంపాదించుకున్న ప్రభాస్ స్పిరిట్, మహేష్ బాబు వారణాసి చిత్రాలు మాత్రం ఒకే నెలలో విడుదల కాబోతున్నాయి అనేది లేటెస్ట్ గా ఫిలిం నగర్ లో వినిపిస్తున్న వార్త. డైరెక్టర్ సందీప్ వంగ 'స్పిరిట్' చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్టు అధికారిక ప్రకటన చేసాడు. వారణాసి' చిత్రాన్ని కూడా ప్రస్తుతానికి అదే నెలలో విడుదల చేసే ప్లాన్ లో ఉన్నాడట డైరెక్టర్ రాజమౌళి.

ఈ ఏడాది సెప్టెంబర్ లోపు ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు మొత్తం పూర్తి అవుతాయట. కేవలం సంబంధించిన వర్క్ మీద మాత్రమే ఫోకస్ పెడతారట మేకర్స్. ఈ సినిమా ఎఈచీ వర్క్ కోసం ఏకంగా హాలీవుడ్ సంస్థలు పని చేయబోతున్నాయట. ఇప్పటికేకొంత పార్ట్‌ఈచీ ని కూడా పూర్తి చేసినట్టు తెలుస్తోంది. మహేష్ బాబు శ్రీ రాముడి లుక్ లో కనిపించే షాట్ ని వేరే లెవెల్ లో షూట్ చేశారట మేకర్స్. ఇదిఈ ఏడాది మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయట.

ఈ లుక్ వచ్చిన తర్వాత సోషల్ మీడియా లో మొత్తం షేక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.కానీ ఈ చిత్రం 'స్పిరిట్' తో పోటీ పడితే పూర్తి స్థాయి పొటెన్షి యల్‌ని చూపించడం కష్టమేనా?.కేవలం వారణాసి కి మాత్రమే కాదు, స్పిరిట్ చిత్రానికి కూడా బాక్స్ ఆఫీస్ వద్ద పూర్తి స్థాయి పొటెన్షియల్ చూపించేఅవకాశం ఉండదు. రెండు కూడా 3000 కోట్ల గ్రాస్ వసూ ళ్లనురాబట్టే సత్తా ఉన్న సినిమాలే. కాబట్టి ఇప్పుడు ఎలా ఉన్నా విడుద లసమయానికి కచ్చితంగా ఏదో ఒక సినిమా వెనక్కివెళ్తుందని, టాలీవుడ్ లో ఇది వరకు ఇలాంటివి చాలానే జరిగాయని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది.

# జులై బరిలోకి చిరంజీవి..




'మన శంకరవరప్రసాద్‌గారు' సినిమాతో ఈ సంక్రాంతికి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అగ్ర కథానాయకుడు చిరంజీవి. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.360 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈభారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న చిరు ఇప్పుడు తన తదుపరి సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్ 'విశ్వంభర'ను వెండితెరపైకి తెచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సంస్థ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. గతేడాదే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వీఎఫ్‌ఎక్స్ పనుల వలన ఆలస్యం అవుతూ వస్తుంది.

అయితే ప్రస్తుతం గ్రాఫిక్స్ పనులు తుది దశకు చేరుకోవడంతో, జూలై తొలి వారంలో ముఖ్యంగా జూలై 9 లేదా 10వ తేదీన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

ఈ విషయంపై ఇటీవల జరిగిన విలేకర్ల సమావేశంలో చిరంజీవి కూడా సానుకూలంగా స్పందిస్తూ, జూలైలో సినిమా వచ్చే అవకాశముందని ధృవీకరించినట్లు తెలుస్తుంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ సుమారు రూ.75కోట్ల వరకు కేవలం గ్రాఫిక్స్ కోసమే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com